# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 25, నవంబర్ 2023 | 16 పేజీలు








## సాధారణ ఎన్నికలకు అన్నిఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్





6లో...

# ఎన్నికల వేళ లోగుట్టు



- అంతు చిక్కని ఓటరు నాడి
- ఆచితూచి అడుగులేస్తున్న అభ్యర్థులు
- ఎవరి సభలకైనా రెడీ మీకేం కావాలి మాకెంతిస్తవు
- పనులకు ఎగనామం ప్రచారాలకు పరుగులు
- ఒక వంద.. ఒక నైంటీ..

ఇదీ పార్టీల తీరు జనాల హుషారు

హుజుర్‌నగర్(గరిడేపల్లి) , ప్రభాతవార్త : ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్ని ప్రచారాలు చేసినా...సభలకు ఖర్చులు పెట్టి భారీగా జనాన్ని సమీకరించినా...పార్టీలకు ఓటరు నాడి అంతుచిక్కటం లేదు....ఎన్నికల వేళ జనం కూడా తెలివిగా నడుచుకుంటున్నారనటంలో సందేహంలేదు... అధికార పార్టీ ఎన్ని అభివృద్ధి పనులు చేసినా... ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ఆరోపణలు గుప్పించినా... ఓటరు మాత్రం అభ్యర్థుల అంచనాకు దొరకటంలేదు...దీనికి కారణం ఏ పార్టీ అధినాయకులు వచ్చి సభలు నిర్వహించినా అశేష జనవాహిని తరలివస్తుండటమే....అధినాయకుల సభలో జనంలేకపోతే ఎలా అని భారీగా డబ్బులు పంపిణీ చేసి సభలకు జనాన్ని తరలిస్తున్న అన్ని పార్టీలు సభలకు వచ్చిన జనాన్ని చూసి సంబురాలు చేసుకునే రోజులు పోయాయనే చెప్పాల్సివస్తుంది...ఎవరి సభలైనా వస్తాం మీకే కావాలి ఎంతమంది జనం రావాలి మాకేంతిస్తవు అంటున్న జనం.

వివరాలు 2 లో..





## పోటా పోటీగా ప్రచారం

- సమీపిస్తున్న ప్రచార గడువు
- కొనసాగుతున్న అగ్రనేతల ప్రచారం
- సభలు, రోడ్‌షోలతో మిన్నంటిన ప్రచారం

ప్రభాతవార్త, సూర్యాపేట : ఎన్నికల ప్రచార గడువు సమీపిస్తుండడంతో వివిధ పార్టీల అభ్యర్థుల ప్రచారం ఊపందుకుంది. పోటా పోటీగా ఎన్నికల ప్రచారాలు కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థులు ఆశీర్వాద సభలు, రోడ్‌షోలు నిర్వహిస్తూ ప్రచారం వేగవంతం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించిన సంగతి తెలిసిందే. మంత్రి కల్వకుంట్ల తారకరామారావు కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని చౌటుప్పల్, కోదాడ, సూర్యాపేట తదితర నియోజకవర్గాల్లో రోడ్‌షోలు నిర్వహించారు. అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

2వ పేజీలో...



## నకిరేకల్‌లో కాంగ్రెస్ ప్రజా భరోస సభకు పోటెత్తిన జనసంద్రం

- నకిరేకల్ వీధుల్లో రెపరెపలాడిన కాంగ్రెస్ జెండా
- హాజరైన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి
- జిల్లాలో 12స్థానాలను కైవసం చేసుకుంటాం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : నకిరేకల్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్‌పార్టీ ప్రజా భరోసా సభకు నకిరేకల్‌లో జనం పోటెత్తారు. నకిరేకల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు ముఖ్యఅతిథులుగా ఈ సభకు విచ్చేశారు.బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలన్న కృతనిశ్చయంతో బహిరంగ సభ వద్దకు కాంగ్రెస్ కార్యకర్తలు కదం తొక్కారు. సభాప్రాంగణంలో మాత్రమే కాదు.నకిరేకల్ పురవీధులన్నీ కిటకిటలాడిపోయాయి

2 లో..



# పోటా పోటీగా ప్రచారం

మొదటి పేజీ తరువాయి

ఈ నెల 30న ఎన్నికల పోలింగ్ జరగనుంది. 48 గంటలు ముందుగానే ప్రచారం నిలిపివేయనున్నారు. ఈ నెల 28న సాయంత్రానికి ప్రచారాన్ని నిలిపివేయాలి. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు 48 గంటలు ముందుగానే ప్రచారం నిలిపివేయనున్న నేపథ్యంలో మరో మూడు, నాలుగు రోజులు మాత్రమే ప్రచార గడువు ఉన్నందున ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచారం మిన్నంటింది. ఈ నెల 26న మంత్రి హరీష్‌రావు ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నందున బిఆర్ఎస్ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి కెసిఆర్, మరో వైపు మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులు ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లోని 12 నియోజకవర్గాలను చుట్టేశారు. బిజెపి అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు కేంద్ర మంత్రులు రానునా న్నరు. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నేడు హుజూర్‌నగర్‌లో జరిగే ఎన్నికల ప్రచార సభలో పాల్గొంటారు. ఇప్పటికే కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా నల్లగొండ, సూర్యాపేటలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. నేడు మునుగోడులో, ఈ నెల 26న భువనగిరిలో నిర్వహించనున్న బిజెపి ఎన్నికల ప్రచార సభలకు కేంద్ర మంత్రి అమిత్‌షా హాజరవుతారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. బిజెపి కూడా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో కేంద్ర మంత్రులను పిలిపించి ప్రచారం ముమ్మరం చేశారు. ఈ నెల 23న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ సూర్యాపేటలో జరిగిన రోడ్‌షోలో పాల్గొని బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బిజెపి బిసిలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్నందున బిజెపిని ఆశీర ్వదించాలని కోరారు. ఇదిలా ఉండగా బిఎస్పీ, సీపీఎం అభ్యర్థుల గెలుపుకు ఆయా పార్టీల అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 22న సూర్యాపేటలో జరిగిన బిఎస్పీ ఎన్నికల సభలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పాల్గొన్న సంగతి తెలిసిందే. ఈ నెల 26న భువనగిరి, భూదాన్‌పోచంపల్లి, వలిగొండలో నిర్వహించే రోడ్‌షోలలో సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి రానున్నారు. సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రచారం చేయనున్నారు. సీపీఎం కూడా జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో అభ్యర్థులను రంగంలో నిలిపి ప్రచారం చేస్తున్న నేపథ్యంలో సీతారాం ఏచూరి ప్రచారానికి రానున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ అగ్రనాయకులు ఇప్పటికే పలు నియోజకవర్గాలను చుట్టుముట్టారు. ఈ రెండు, మూడు రోజుల్లో మరికొన్ని నియోజకవర్గాల్లో ప్రచారం చేపట ్టనున్నారు. ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న నేపథ్యంలో అగ్రనాయకులు విస్తృతంగా పర్యటించేందుకు కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఇప్పటికే కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ పర్యటించి ఎన్నికల శంఖారావం పూరించారు. కర్నాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న విషయాన్ని శివకుమార్ గుర్తు చేసిన విషయాన్ని తెలిసిందే. ఈ నెల 22న ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే నల్లగొండలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 23న ఆలేరులో జరిగిన సభలో విజయశాంతి పాల్గొన్నారు. శుక్రవారం నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు నియోజకవర్గాల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర ్వదించాలని ఆయన కోరారు. ఆరు గ్యారెంటీ కార్డులను అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ నెల 27న భువనగిరి, మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాల్లో నిర్వహించే కాంగ్రెస్ సభల్లో ప్రియాంక గాంధీ పాల్గొననున్నారు. ఈ మేరకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తూ సభల విజయవంతంపై దృష్టిసారించారు. ఏది ఏమైనప్పటికీ ఆయా నియోజకవర్గాల్లో త్రిముఖ, మరికొన్ని నియోజకవర్గాల్లో చతుర్ముఖ పోటీలు జరుగుతున్నాయి. దీంతో ఆయా పార్టీల అభ్యర్థులు అగ్రనాయకులను ఆహ్ ్వనించి ఎన్నికల ప్రచార జోరును పెంచారు. ఊరు వాడ ప్రచార రథాలు, మైకులు, పాటలతో మారుమోగుతున్నాయి. ఇప్పటికే ఆయా గ్రామాల్లో అభ్యర్థుల ప్రచారం ముగిసింది. పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఎన్నికల్లో సత్తా చాటేందుకు కృషి చేస్తున్నారు. ఓటర్ దేవుళ్లు ఎవరికి పట్టం కట్టనున్నారో వేచి చూడాల్సి ందే.

# ఎన్నికల వేళ లోగుట్టు

మొదటి పేజీ తరువాయి

గతంలో సభలకు జనం రావటం కోసం స్థానిక నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులకు చెప్పి డబ్బులు, మందు ఇచ్చి జనాన్ని సేకరించావారు....ఇప్పుడు ట్రెండ్ మారింది జనమే కొంతమంది కలిసి ఒక ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసు కుని మేం ఇంతమంది ఉన్నాం ఎంతమంది కావాలి అంటు నాయకుల వద్దకే వచ్చి సభలకు తరలివెళ్లే పరిస్థితి గ్రామాల్లో చేరుకుంది...ఇది ఎన్నికల వేళ గ్రామాల్లో ప్రస్తుతం నడుస్తున్న ట్రెండ్ ఈ తంతు చూసి స్థానిక నాయకులే ఒకింత ఆశ్చర్యానికి గురవుతున్నట్లు కొంతమంది నాయకులు బహిరంగగానే చెప్పుకోవటం విశేషం...గ్రామాల్లో రెండవందల మందిని జనాన్ని సేకరించేందుకు డబ్బులు, మందు, వాహనాలు రెడీ చేస్తే 400మంది జనం సభలకు రావడానికి సిద్ధపడుతుండటంతో ఎవరిని కాదనలేక వద్దనలేక అదనంగా ఆర్థిక భారం స్థానిక నాయకులపై పడటంతో ఇదేం గోలరా బాబు అంటు తలలు పట్టుకుంటున్నారు... ఎన్నికల వేళ ఖ ర్చులకు పోను పార్టీకోసం కష్టపడ్డందుకు కాసింత మిగులుతాయి అని అనుకుంటే అదనంగా తగిలి జేబులు కాళి అవుతున్నాయని కొం తమంది నాయకులు వాపోతున్నారు...ఇది ఇలా ఉండగా గ్రామాల్లో పట్టణాల్లో పార్టీల ప్రచారం చేసే సమయంలో 20 మంది ఉంటే డబ్బులు పంచే సమయానికి 40 మంది తయారవుతున్నారని ఈసమయంలో ఎవరికి ఇవ్వకపోయినా....ఎవరిని వద్దన్నా లేనిపోని తంటా ఎందుకని వచ్చిన వారందరికి వంద రూపాయలు...నైంటీ ఇస్తున్నారని ఆయా పార్టీల నాయకులు బహిరంగగానే చర్చించుకుం టున్నారు...అభ్యర్దులు మాత్రం ఎవరికి వారు గెలుపు ఓటమిలపై లెక్కలు వేసుకుంటున్నప్పటికి ఎన్నికల సమయం దగ్గర పడుతుండ టంతో ఓటరు చివరి క్షణంలో ఏపార్టీ వైపు మొగ్గు చూపుతాడనే విషయంపై అభ్యర్థులకు ఒక పక్క బెంగ పట్టుకుంది. ఓటింగ్ రోజుకు మందు రెండు రోజులు పంపిణి చేసే డబ్బు, మద్యం ఓటరు మైండ్ సెట్ మారుస్తుందనే అభ్యర్దుల ఆశలు నిజమయితే అభ్యర్థులు వేసుకున్న లెక్కలు తారుమారు కావటం తథ్యం... ఓటింగ్ సమయానికి ముందు రెండు రోజులు పెద్ద ఎత్తున డబ్బులు, మద్యం పంపిణి చేస్తారనే ప్రచారం నియోజకవర్గం వ్యాప్తంగా విపరీతంగా జరుగుతుంది. పోటిలో ఉన్న అన్ని ప్రాధాన పార్టీల అభ్యర్దులు మాత్రం ఓటరు నాడి అంచనాకు రాక ప్రతి విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నారు...ఓటర్లను తమ వైపుకు తిప్పుకుని విజయానికి బాటలు వేసుకునేందుకు అభ్యర్థులు రాజకీయ చత్రుపాయాలతో పాటు సామ దాన భేద దండోపాయాలతో ముందుకెళ్తున్నా రు. ఓటర్లను తిప్పుకోవటంలో ప్రధాన పార్టీల అభ్యర్థులందరు వేచే పాచికలు, రాజకీయ చతురతలు తమ గెలుపుకు ఎంత మేరకు ఉపయోగపడుతాయో....ఎన్నికల పలితాలు వచ్చేవరకు వేచిచూడాల్సి ందే....!

# ఎన్నికల్లో బీఅర్ఎస్‌ను ఓడించాలి : కుందూరు జైవీర్‌రెడ్డి

### రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

### 100 రోజుల్లోనే హామీల అమలు



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 24 :** ప్రజా స్వామ్యాన్ని కూనీ చేస్తున్న బీఅర్ఎస్ పార్టీని ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని అనుముల, మదారిగూడెం, పేరూరు, అంజనేయతండా, వీర్లగడ్డతండా, కొరివేనిగూడెం, మలిగిరెడ్డిగూడెం, పంగవానికుంటతండా, పంగవానికుంట, కొత్తపల్లి, ఇబ్రహీంపేట గ్రామాల్లో అయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఅర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి అప్పుల తెలంగాణ మ్చాందని, బీఅర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ మేనిపేస్టోలో ఇచ్చిన 6 గ్యారెంటీలు 500లకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసార వ్యవసాయ కూలీలకు 12వేలు, ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఎకరానికి రైతు బంధు రైతులకు, కౌలు రైతులకు 15వేలు, మహిళలకు నెలకు 2500, రాజీవ్ అరోగ్య శ్రీ కింది 10 లక్షల అరోగ్య శ్రీ భీమా తదితర హామీలను అమలు పరుస్తామన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాల భర్తీ, అమరుల తల్లి తండ్రులకు 25వేల ఫించన్, అమరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 250 చం.గ. ఇంటి స్థలం, 18ఏళ్ల పైబడిన విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్, తదితర హామీలను అమలుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటితో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం అయా గ్రామాల్లో మహిళలు, యువకులు డప్పులు, కోలాటాలు, నృత్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా, అనుముల, కొత్తపల్లి గ్రామాల్లో యువకులు జైవీర్‌రెడ్డిని భారీ గజమాలతో ఘనంగా సన్మానించగా జైవీర్‌రెడ్డి అయా గ్రామాల్లోని అలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎడమ కాల్వ వైస్ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, రావుల చినబిక్షం, చింతల చంద్రారెడ్డి, రిక్కల సుధాకర్‌రెడ్డి, రిక్కల వెంకట్‌రెడ్డి, బాలునాయక్, పోషం శ్రీనివాస్‌గౌడ్, మిట్టపల్లి వాసులు, జూపల్లి శ్రీనివాసఖ్, చెరుకూరి కిరణ్‌కుమార్, పిల్లి అంజనేయులు, సైదులు, గౌని రాజారమేష్‌యాదవ్, పొదిల కృష్ణ, వెంపటి శ్రీనివాస్, చల్లా మట్టారెడ్డి, చెరుపల్లి ముత్యాలు, మజారుద్దీన్, నకిరేకంటి సైదులు, కుందూరు రాజేందర్‌రెడ్డి, పేరూరు గౌస్, రమణారెడ్డి, రంగానాయక్, రత్నానాయక్, తేరా రంగారెడ్డి, బిక్షంరెడ్డి, నాగార్జునరెడ్డి, అలుగుల బ్రహ్మారెడ్డి, రమణారెడ్డి, బూడిద స్వాతి, ఉడుతూరి రామాంజిరెడిన్డ, కోట నాగిరెడ్డి, ఉడుతూరి కోటిరెడ్డి, పల్లె శ్రీనివాస్‌రెడ్డి, ఉడుతూరి భాస్కర్‌రెడ్డి, పోషం రాజశేఖర్, పోషం వెంకట్‌రెడ్డి, బూడిద విజయ్, బూడిద ఏసు, కనకరాజు కొండలు, సాజిద్, పంగా మల్లీ, పంగా రవీందర్‌యాదవ్, పంగా పాపయ్య, నరేష్, కట్ల సైదమ్మ, నర్సింగ్ నాగయ్య, కనకరాజు చందర్రయ్య, బూరుగు ముత్యాలు, మద్దెల మల్లయ్య, బూడిద క్రాంతి, ఊర అశోక్, నర్సింగ్ సైదులు, పాతనబోయిన సోమయ్య, జానీ, లాజర్, ఐతబోయన రవి, కంచోజు బ్రహ్మాచారి, బూడిద రమణ, బూరుగు సువర్ణ, తరి నాగమ్మ, తరి మంగమ్మ, బూడిద కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# నకిరేకల్‌లో కాంగ్రెస్ ప్రజా భరోస సభకు పోటెత్తిన జనసంద్రం

మొదటి పేజీ తరువాయి

ఎక్కడచూసినా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది. పాటలు,కోలాట నృత్యాలతో ర్యాలీలు కన్నుల పండువగా సాగాయి.అందరిలో ఒకటే కసి.. కేసీఆర్ దుర్మార్గపు కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి. జనహృదయ నేత వేముల వీరేశం గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి. కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కించాలి. ముందుగా అనుకున్న షెడ్యూల్‌కు రెండు గంటలు ఆలస్యం అయినా ఇనుమడించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి ఆస్టేజ్ పైకి రాగానే కార్యకర్తలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈలలు చప్పట్లతో ఒక్కసారిగా సభ యావత్తూ దద్దరీల్లిపోయింది. జయహో వీరేశం అన్న .. జై కాంగ్రెస్ నినాదాలు మిన్నంటిపోయాయి. అనంతరం రేవంత్‌రెడ్డి ఉపన్యాసం ఓపికగా విన్నారు. కే సీ ఆర్ ఎలా మోసం చేశాడో ఆయన వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న 6 గ్యారెంటీ ల గురించి వివరంగా చెప్పారు.దశాబ్దం క్రితం.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం వందలాది నిరుద్యోగ యువత ప్రాణ త్యాగం చేశారు. కానీ పదేళ్లుగా అధికారంలో ఉంటూ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకుండా ఉంచారు . కుటుంబ పాలనతో ప్రజలు విసుగెత్తి పోయారు.దీంతో ప్రస్తుతం వాడ వాడ నా కే సీ ఆర్ పై ఆగ్రహం పెల్లుబుకుతోంది. ఈ సభ తో విషయం స్పష్టంగా వెల్లడి అయింది. గత 4రోజుల క్రితం ఇదే నకిరేకల్‌లో జరిగిన ముఖ్యమంత్రి కే సీ ఆర్ సభకు జనాలు లేక ఖాళీ కుర్చీలు వెక్కిరించాయి. అయితే కాంగ్రెస్ సభకు మాత్రం సభ ప్రాంగణం కిక్కిరిసి పోయింది. ఇక్కడ ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి డిపాజిట్లు కూడా దక్కనివకుండా చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్, బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్యా, జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్, అధికార ప్రతినిధులు అద్దంకి దయాకర్, చమాల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దుబ్బాక నర్సింహారెడ్డి, చనగాని దయాకర్, పటేల్ రమేష్ రెడ్డి, ధైద రవిందర్, కొండేటి మల్లయ్యా, చామల శ్రీనివాస్ వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, యంపిటిసిలు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి..భారీ మెజార్టీతో భాస్కర్‌రావును గెలిపించాలి

-కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు

ఇందిరమ్మకాలనీ(మిర్యాలగూడ), నవంబర్ 24 ప్రభాతవార్త

బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందని 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డులోని 1,2,3,4 కాలనీల్లో బిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గెలుపుకై మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే మరొకసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఇంటింటికి చేరవేసిన పేదల పక్షపాతి సిఎం కెసిఆర్ అని కొనియాడారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి



భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. అమె వెంట నక్కా ధనలక్ష్మి, వల్లాల దుర్గ, అకిల, అనసూరమ్మ, మేఘన, జానకి, నాగలక్ష్మిలున్నారు.

# భాస్కర్‌రావును గెలిపించాలని సతీమణి ప్రచారం

మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త



మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును గెలిపించాలని అయన సతీమణి నల్లమోతు జయ ఎన్నికల ప్రచారం చేశారు. శుక్రవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డుకాలనీ, సీతారాంపురం తదితర ప్రాంతాల్లో బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జరిగింది. తొలుత శ్రీవెంకటేశ్వం స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయా ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించి కరపత్రాలను పంపిణీ చేశారు. కారు గుర్తుకు ఓటేసి భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మగ్ధూంపాషా, కౌన్సిలర్లు మలగం రమేష్, చీదెళ్ల సత్యవేణివెంకటేశ్వర్లు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

పెద్దవూర, నవంబర్ 24 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పాలనలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి అన్నారు. గురువారం పెద్దవూర మండలం ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, ఎమార్పీఎస్ నాయకులు బొనిగ విద్యాసాగర్ జీవన్ మరికొంత మంది యువకులు ఎసీ ౹ కాలనీకి సంబందించిన వారందరూ కూడా మాజీ జడ్పీవైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పప్పు యాదగిరి, నడ్డి లక్ష్మయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్నాటి శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి మల్లారెడ్డి, రాంరెడ్డి, పెరిక నాగయ్య, తరి నాగరాజు, సాయిబాబా, శంకర్, రాము వీరందరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మెనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలను చూసి పెద్దఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు.

# కెసిఆర్ తెలంగాణను పూర్తిగా ధ్వంసం చేసినారు

ఈ విధ్వంసపు పాలన మాకొద్దు

బూటకపు పాలన మాకొద్దు

తెలంగాణలో ఇప్పటికే ఐదు లక్షల కోట్ల అప్పు చేశారు

కెసిఆర్ ప్రాజెక్టుల పేరుతో దోచుకున్నారు

ఉమ్మడి జిల్లా టిపిజేఏసి కన్వీనర్ దర్శనం నరసింహ

కొండమల్లేపల్లి 24 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాజెక్టుల పేరుతో ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తిగా దోచుకున్నారని తెలంగాణ ప్రజలపై 5 లక్షల కోట్ల అప్పు చేశారని ఈ విధ్వంసం పాలన మాకొద్దు అని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ దర్శనం నరసింహ తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పత్రికలకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ కెసిఆర్ ప్రభుత్వం అదోగతి పాలన చేసిందని ఆరోపించారు. బూటకపు వాగ్దానాలతో ముఖ్యమంత్రి కాలం వెల్లదీసుకుంటూ వస్తున్నారని ఎలక్షన్ల సమయంలో మాయమాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. ధరణి పేరుతో వేల ఎకరాలు మాయం చేశారని బినామిల పేరుతో పాస్ బుక్‌లు తీసుకోని దోచుకున్నాడని ఆరోపించారు. ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని గాని, టిఆర్ఎస్ పార్టీతో అంతర్గత ఒప్పందం పెట్టుకున్న బిజెపి పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ హరగోపాల్, లాయర్లు, డాక్టర్లు, మేధావులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కర్షక, కార్మిక, ప్రజా సంఘాలతో గత ఐదు నెలల క్రితమే ఈ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పడిందని ఈరోజు ఆ కమిటీ నిర్ణయం మేరకే ఉమ్మడి జిల్లా నాయకులు ఈ ప్రకటన విడుదల చేయడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రజలు, జిల్లా ప్రజలు గమనించాలని మోసపోవద్దని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు దాడి భాస్కర్‌రెడ్డి, న్యాయవాది మాతంగి సురేష్‌కుమార్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్ధనా స్థలాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు

-నల్లమోతు చైతన్య, సిద్ధార్థ

మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త



ముస్లీం మైనార్టీల ప్రార్ధనా స్థలాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు ప్రతి ఏడాది రంజాన్ కానుకలు అందిస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన తనయులు నల్లమోతు చైతన్య, నల్లమోతు సిద్ధార్థలు కోరారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి పలు మసీదుల్లో ముస్లీం మైనార్టీలను కలుసుకొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో భాగంగా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడంతో పాటు నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో రూ.35.10లక్షలతో ఈద్గాలు, మసీదులు, ఖబరస్తాన్ ప్రహారీల మరమ్మతులు చేపట్టడం జరిగిందని వివరించారు.

# భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం

-ఎంపిపి సరళహన్మంతరెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మిర్యాలగూడ సమగ్రాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చిరుమామిళ్ల వేణుగోపాల్ రావులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 20వ వార్డు రెడ్డికాలనీలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమం బిఆర్ఎస్ పాలనలో సాధ్యమవుతుందని, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలనికోరారు. వారి వెంట వార్డు ఇంచార్జి కందగట్ల అశోక్, రేపాల అనంతరెడ్డి, రాజ్‌కుమార్, శ్రీను, సుమతి, కార్తీక్, జ్యోతి, సునీత, లక్ష్మిలున్నారు.

# 24వ వార్డులో వికాస్ రావు విస్తృత ప్రచారం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణంలోని 24వ వార్డులో బిజెపి అభ్యర్థి వికాస్ రావు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అభ్యర్థిగా తనను గెలిపిస్తే వేములవాడ నియోజక వర్గాన్ని గణనీయమైన అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. పట్టణంలోనూ ఉన్నటువంటి అనేక సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తానని అన్నారు. దేశం కోసం, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎంతో కష్టపడుతున్నారని పేర్కొన్నారు. మోడీ చేపట్టిన అనేకసంక్షేమ పథకాలు దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాయని అన్నారు. రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని, బిసిలకు అండగా ఉన్న బిజెపిపై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి గెలిపించాలని అన్నారు. వేములవాడ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు సంతోష్‌బాబు, వార్డు కౌన్సెలర్ అన్నారం ఉమారాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలి

తుంగపాడ్(మిర్యాలగూడరూరల్), నవంబర్ 24 ప్రభాతవార్త



మూఢ నమ్మకాలను నిర్మూలించడంలో డార్విన్ జీవపరిణామం సిద్ధాంతం కీలకంగా పనిచేస్తుందని తెలంగాణ ఉద్యమకారులు కస్తూరి ప్రభాకర్ అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడ్ అదర్శపాఠశాలలో జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో డార్విన్‌జీవన పరిమాణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు శాస్త్రీయ పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ జీవం పుట్టుక ఏవిధంగా అవిర్భవించిందో జీవ పరిణామ సిద్ధాంతం తెలియజేస్తుందని, కొంత మంది కొన్ని అభూత కల్పనలను సృష్టించి మూఢ విశ్వాసాలను పెంపొందిస్తున్నారన్నారు. అనంతరం జనవిజ్ఞానవేదిక నాయకులు కొండల్‌రెడ్డి మ్యాజిక్ ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర ప్రధానకార్యదర్శి కందుకూరి సుదర్శన్, పాఠశాల ఇంచార్జి సృజన, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాయిలసింగవరం గ్రామంలో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం

*అనంతగిరి ప్రభాతవార్త:*

అనంతగిరి మండలం వాయిలసింగవరం గ్రామంలో శుక్రవారం కోదాడ నియోజకవర్గం అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ తరపున గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు అయిన రైతుబంధు, రైతు భీమా, ఆసరా పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటువేసి మల్లయ్య యాదవ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రా రజిత చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు బొర్రా యశ్వంత్, వార్డు మెంబర్లు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళచెర్వు గురవయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంటు చిన నాగేశ్వరరావు, గూడపూరి



పున్నయ్య, కాకాని వెంకటేశ్వర్లు, దేవులపల్లి నాగరాజు, కంటు పెద నాగేశ్వరరావు, నల్లబోతుల గోపి, పులకాని గోపి, ఆకారపు కిరణ్, నందిగామ శ్రీనివాస్, గాదె గోపి, చిప్పల రాంబాబు, గడ్డం వీరబాబు తదితరులు పాల్గొన్నారు.




# కాంపోజిట్ సిలిండర్ల వాడకం సురక్షితం

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



పట్టణంలోని అంజన్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నందు శుక్రవారం వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్ల వాడకంపై అవగాహన కల్పించే కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సాయి సుభాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరూ కూడా కాంపోజిట్ సిలిండర్లు వినియోగించాలని, ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని పేర్కొన్నారు. అనంతరం వినియోగదారులకు కాంపోజిట్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఇండేన్ డివిజన్ ఆఫీస్ సీనియర్ మేనేజర్ కె.కీర్తి, సేల్ ఆఫీసర్స్ అంకుర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్షీరాబ్ది ద్వాదశి ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త*



శ్రీమహావిషణవుకు అత్యంత ప్రీతికరమైన క్షీరాబ్ది ద్వాదశి వ్రత పూజలను మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీతల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శ్రీ మహావిష్ణువు లక్ష్మీదేవితో కలిసి పాల కడలి నుండి ఆవిర్భవించిన ఘట్టాన్ని భక్తితో గుర్తు చేసుకోవడమే క్షరాబ్ది ద్వాదశి ప్రత్యేకత.పాలకడలి నుండి స్వామి అమ్మవార్లు బృదావనానికి (తులసి వేర్లలోకి) చేరుకుంటారనేది పురాణం.ఈ ఘట్టానికి ప్రతీకగా తులసీ కళ్యాణం చేపట్టడం కూడా చూస్తూ ఉంటాము.ఆలయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చెరుకుగడతో పాలకడలిని చిలికి స్వామి అమ్మవార్లను భక్తి గీతాలతో శ్లోకాలతో స్తుతించారు.కార్యక్రమంలో పసునూరి పాండురంగయ్య భాగ్యమ్మ, విజయలక్ష్మి, వరలక్ష్మి, కవిత, కృష్ణవేణి, రత్నావతి, సంధ్య ,కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

*అనంతగిరి ప్రభాతవార్త:*



తెలంగాణ శబరిమలగా విరజిల్లు తున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 33వ రోజు నిర్విఘ్నం కొనసాగింది. శుక్రవారం ఖానాపురం వాస్తవ్యులు కొలిచలం లక్ష్మీనారాయణ సుగుణ, రాజశేఖర్ ప్రసన్నలు వారి కుమారుడు దర్శన్ పుట్టినరోజు సందర్భంగా దాతలుగా వ్యవహరించారు. సుమారుగా 200 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పాలిక నరసింహారావు, గాదం శీను, డేగ హనుమంతు, అంతయ్య, సాయి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బరాకత్‌గూడెం బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

*మునగాల, ప్రభాతవార్త :*



మండల పరిదిలోని బరాకత్‌గూడెంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నెంబర్‌ను, గుర్తును సూచిస్తూ ఓటర్లను చైతన్య పరిచారు. ప్రతి ఒక్కరూ తమ ఓటును బీఆర్ఎస్ అభ్యర్థికి వేసి గెలిపించాల్సి న బాద్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు పరిచిన ఘనత బీఆర్ఎస్‌కే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వరరావు, మోహన్‌రావు,బీ. మోహన్‌రెడ్డి, నాగుల్‌పాషా, వీరమ్మ, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# వేగంగా అభివృద్ధి చెందాలంటే మళ్లీ బీఆర్ఎస్ పార్టీ రావాలి

*ఆలేరు, నవంబర్ 24, ప్రభాతవార్త:*



ఆలేరు నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సి న అవసరం ఉందని డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు మున్సి పల్ పరిధిలో 5, 6 వార్డులలో క్రాంతి నగర్, వడ్డే రాజుల కాలనీ, కాంగ్రెస్, నుండి దండుగల యాదగిరి ఆధ్వర్యంలో యువకులు మహిళలు గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన అనంతరం సీఎం కేసీఆర్ బీసీలకు పెద్దపీట వేశారని అన్నారు. సుస్థిర పాలన సాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత అత్యదిక మెజారిటీ గెలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, ఏఎంసీ డైరెక్టర్ పత్తి వెంకటేస్, యూత్ అద్యక్షులు పూల శ్రవన్, మహేంద్ర యువసేన అధ్యక్షులు జూకంటి వెంకటేస్, స్వామి, చంద్రమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దిని ఆశీర్వదించండి

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*



మండలంలోని తెల్లబెల్లి, నడిగూడెం, వల్లాపురం తదితర గ్రామాల్లో శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు కోదాడ బిఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేపట్టారు. మల్లయ్యయాదవ్ సతీమణి ఇందిర కూడా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, బొల్లం ఇందిర మాట్లాడుతూ కోదాడలో బిఆర్ఎస్‌ను ఆశీర వ్వదించాలన్నారు. రూ. 400కు గ్యాస్ సిలిండర్, రూ. 5016 పెన్షన్ బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఇవ్వనున్నట్లు వారు పేర్కొన్నారు. భారీ మెజార్టీతో మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరారు. వల్లాపురంలో మైనార్టీ నాయకులు ఖలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సి రెడ్డి, చంద్రయ్య, ప్రసాద్, మహేష్, ఉపేందర్, జలీల్, సుధాకర్, దేవబత్తిని వెంకటనర్స య్య, బడేటి శ్రీనివాస్, మురళి, వీరబాబు, కాసాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిక

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెంలో పలువురు నాయకులు, కార్యకర్తలు శుక్రవారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. లింగయ్య, సాయిలు, కళ్యాణ్ తదితరుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌కు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి బడేటి చంద్రయ్య తెలిపారు. కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వివిధ పార్టీల నుండి ఎంతో మంది బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ ్యక్షుడు భోనగిరి ఉపేందర్, బొల్లం శ్రీనివాస్, దున్నా సుధాకర్, గంగరాజు, సైదులు, వెంకటేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక సహాయం

*నడిగూడెం, నవంబర్ 24 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన గుంజ యల్లయ్య దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల నిమిత్తం దాత ముందుకు వచ్చి శుక్రవారం ఆర్ధిక సహాయం అందజేశారు. బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గునుగుంట్ల మహాలక్ష్మి రూ. 2 వేలు నగదు, 50 కెజిల బియ్యాన్ని భాదితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి యల్లయ్య ఆరోగ్య పరీక్షలకు ఆర్ధిక సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధితో పాటు ఆరు గ్యారెంటీలు అమలు

**-కాంగ్రెస్ సీనియర్ నాయకుడు**

**జువ్వాడి కృష్ణారావు**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి ముందుంచుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చేతి గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఆరపేట వార్డులో మున్నూరు కాపు సంఘ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో జువ్వాడి మాట్లాడుతూ రాబోయే శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగ రావు చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన పక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ తన మెనిఫెస్టోలో ప్రకటించి నటు వంటి ఆరు గ్యారెంటీ హామీలను ఖచ్చితంగా అమలు చేస్తామని తెలియ జేశారు. నియోజకవర్గ ప్రస్తుత ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమి లేదని అభివృద్ధి అంతా శూన్యమని ఆయన కొడుకు బిఆర్ఎస్ నియోజ కవర్గ, ప్రజల సమస్యలపై ఎలాంటి అవగాహన లేద న్నారు. అంతా కుటుంబ లబ్ది కొసమే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తన కొడుకును ఎమ్మెల్యేగా బరిలో దింపారాని కుటుంబ ఆస్థుల పెంపకానికే తప్ప నియోజకవర్గ అభివృద్ధి గురించి మాత్రం కాదని ఎద్దెవా చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు పూదరి నర్సాగౌడ్, జెట్టి లింగం, అంజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మజీద్‌లలో కాంగ్రెస్ ప్రచారం...**

నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని పాత బస్టాండ్, చావిడి వద్ద గల మజీదులలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు మల్లిఖార్జున కార్గే ప్రకటించినటు వంటి ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జెట్టి లింగం, అంజిరెడ్డి, పూదరి నర్సాగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## -కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి సతీమణి రజిని



మల్లాపూర్ - ప్రభాతవార్త :

కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావుకే ఓటు వేసి గెలిపించాలని జువ్వాడి సతీమణి రజిని ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంను నిర్వహించారు. ఈ మేరకు జువ్వాడి సతీమణి మాట్లాడుతూ ఒక్క సారి జువ్వాడికి ఆవకాశం ఇచ్చి ఆశీర్వాదించండి...అభివృద్ధిని చూడాలని కోరారు. జువ్వాడి గెలిచాక నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని గతంలో కోరుట్లలో వైద్య కళాశాల అలాగే నంది విగ్రహాలు ఏర్పాటు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధి పథంలో కోరుట్ల నియోజకవర్గంను రాష్ట్రంలో నెంబర్ 1 స్థానంలో జువ్వాడి నర్సింగరావు ఉంచుతారాని తెలియజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు వేములవాడ కు యుపి సిఎం యోగి

వేములవాడ, ప్రభాతవార్త.

నేడు వేములవాడకు ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్ వస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ తెలిపారు. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావు తరుపున ప్రచారం కోసం వస్తున్నారు. వేములవాడలో ఏర్పాటు చేసిన బిజెపి సంకల్ప సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. యోగి రాక సందర్భంగా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ స్థలం వరకు 5వేల మందితో భారీ ర్యాలీగా వెళ్లనున్నారు. యోగి సభ విజయ వంతం చేసేందుకు బిజెపి నాయకులు, భారీ జన సమీకరణ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఇబ్ర హీంపట్నం మండ లంలోని ఎర్దండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన రాకేష్, కొత్తూర్ గ్రామా నికి చెందిన చలిగంటి నర్సయ్యలు వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన భారీ సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారాని దీని కారణంగా పార్టీలో మరింత జోష్ పెరిగిందన్నారు.

## మృతుడు తల్లికి ఆర్థిక సహాయం అందించిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామానికి చెందిన దేవరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కుటుంబం కావడంతో రాజులతో వృద్ధురాలైన తల్లి అనాథగా మారడంతో ధూళికట్ట వాట్సాప్ గ్రూప్ సభ్యులు గ్రూప్ అడ్మిన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని కోరగా అందరూ స్పందించి 14200 వృద్ధురాలు అయిన తల్లికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ దేవ శ్రీనివాస్,సిహెచ్ శ్రీనివాస్,భూసార ఎల్లయ్య, దేవరాజ్,ఎర్ర మల్లేశం,వీరగోని పరిసరాములు,దేవ అనిల్,మోహన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సామాజిక సేవ ధ్యేయంగా ముందుకెళ్లుతున్న ఏల సుందర్

దేవరుప్పుల, నవంబరు 24 ప్రభాతవార్త :



సామాజిక సేవ ధ్యేయంగా దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన ఏల సుందర్ ముందుకెళ్లుతున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలను కోతుల బాధనుంచి విముక్తి కలిగించడానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరగా మంత్రి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఏల సుందర్ తిరుపతి నుంచి మంకీ క్యాచర్స్ స్పెషల్ టీమ్‌ను మండలకేంద్రానికి పిలిపించి కోతులుపట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని కోలుకొండ గ్రామంలో మంకీ క్యాచర్స్ బోన్ ఏర్పాటు చేయించి కోతులను పట్టించారు. బోనులలో చిక్కిన కోతులను వీక్షించడానికి వచ్చిన గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ ప్రజల భాగుకోసం ఏల సుందర్ చేస్తున్న కృషి చాలా గొప్పదని అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఎల్లేష్, ఏఎంసీ డైరెక్టర్ బోనగిరి యాకస్వామి, జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్, నాయకులు యండి.ఖాషీం, పాము మోహన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు కేయూ జియాలజి విభాగం ఆచార్యులు

ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 24 ప్రభాతవార్త :



Prof. R. Mallikarjuna Reddy, Dr. K. Srinivas Varma & Dr. K. Saikrishna

కాకతీయ యూనివర్శిటీ జియాలజి విభాగం ఆచార్యులు ప్రొ.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె.శ్రీనివాసవర్మ, డాక్టర్ కె.సాయికృష్ణ టర్కీ దేశంలోని "ఇస్తాంబుల్" నగరంలో జరుగు "మెడిటరేనియన్ జియో సైన్సెస్ యూనియన్ -2023" అంతర్జాతీయ సదస్సులో పాల్గొని తమ పరిశోధనా పత్రాలను సమర్పించుటకు సదస్సు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా ఆచార్యులు ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు జరుగు అంతర్జాతీయ సదస్సులో పాల్గొనుటకు బయలుదేరనున్నారు. ఈసందర్భంగా కేయూ ఉపకులపతి ప్రొ. తాటికొండ రమేష్, రిజిస్ట్రార్ ప్రొ.టి.శ్రీనివాసరావు, విభాగపు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, నాన్‌టీచింగ్, పీజీ విద్యార్థులు ముగ్గురు ఆచార్యులను అభినందించారు.

## కేసీఆర్ సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు

**ఎంపీటీసీ అల్లి సుమలత శ్రీనివాస్‌లు**

**బొడ్రాయికి ప్రత్యేక పూజలు**

ఏటూర్‌నాగారం, నవంబర్ 24, ప్రభాతవార్త:

ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి నిర్వహించి భారీ బహిరంగ సభకు మండలంలోని రామన్నగూడెం ఎంపిటీసీ అల్లి సుమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం గులాభీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ముందుగా ఎంపిటీసీ అల్లి సుమలత శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుపును కాంక్షిస్తూ బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కేసీఆర్ ఆశీర్వాదర సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎగ్గడి కోటయ్య, ఇట్టం నాగరాజు, దొడ్డా కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సాధారణ ఎన్నికలకు అన్నిఏర్పాట్లు చేయాలి





## :జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

శాసనసభ సాధారణ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి నోడల్ అధికారుల వారీగా ఎన్నికల ఏర్పాట్లు సమీక్షించారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల పోలింగ్ రోజున కంట్రోల్ రూం ఏర్పాటు చేసి వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్, కమ్యునికేషన్ ప్లాన్,మీడియా మానిటరింగ్ నిర్వహించాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది పోలింగ్ ముందు రోజు నవంబర్ 29న,పోలింగ్రోజు నవంబర్ 30 న రాత్రి తీసుకు వెళ్ళటానికి అర్.టి.సి.నియోజకవర్గ వారీగా ఈ నెల 26 లోగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి టిఫిన్,భోజన ఏర్పాట్లుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు విద్యుత్, టాయి లేట్లు,ఫ్యాన్ లు, పూర్తి, రిపెరులు ఉంటే చేయాలని పంచాయతీ రాజ్ ఎస్.ఈ. ని ఆదేశించారు. నియోజకవర్గ వారీగా ఒక్కొక్క నియోజక వర్గంలో మోడల్ పోలింగ్స్టేషన్ లు 5,,మహిళలు నిర్వహించే పోలింగ్ స్టేషన్ లు5,నియోజక వర్గంలో ఒకటి చొప్పున యూత్,పి.డబ్లు.డి నిర్వహించే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో జడ్.పి.సి.ఈ.ఓ, అర్బన్ ఏరియా లో మెప్మా పి.డి.,యూత్ నిర్వహించే పోలింగ్ స్టేషన్లు మార్కెటింగ్ ఏ.డి.,నెహ్రూ యువ కేంద్ర కో ఆర్డినేటర్ లు, పిడబ్ల్యు. డి.నిర్వహించే పోలింగ్ కేంద్రాలు మహిళా శిశు సంక్షేమ శాఖ పి.డి.,లు చర్యలు తీసుకోవాలని అన్నారు.హోం ఓటింగ్ ఆయా నియోజకవర్గాల్లో వేయని వారికి నిర్దేశిత తేదీలలో పూర్తి చేయాలని ఆదేశించారు.విధుల్లో ఉన్న పోలింగ్ సిబ్బంది ఇతర జిల్లాలలో ఓటు ఉన్న వారు 26,27 తేదీల్లో నల్గొండ కె.పి.కె.కళాశాలలో జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన బాక్స్ లలో పోస్టల్ బ్యాలెట్ వేయటానికి ఏర్పాటు చేయాలని పోస్టల్ నోడల్ అధికారిని ఆదేశించారు.శనివారం నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ఓ.పి.ఓ శిక్షణా లో ఓ.పి.ఓలు,పోలీస్ సిబ్బంది ఓటు వేయనున్నట్లు తెలిపారు.పిర్యాదులు మానిటరింగ్ కేంద్రం ద్వారా 28,29 తేదీల్లో పిర్యాదులు పరిశీలించాలని నోడల్ అధికారిని ఆదేశించారు. పోలింగ్ రోజు ఓటర్ టర్న్ ఔట్ నిర్ణీత ప్రోఫార్మ లో సేకరించాలని సిపిఓను ఆదేశించారు. ఎఫ్ఎస్టి.,ఎస్.ఎస్.టి టీమ్ లు చురుగ్గా పని చేయాలని అన్నారు.కౌంటింగ్ సెంటర్లో అగ్ని మాపక శాఖ ఫైర్ ఎక్స్టింగిషర్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# కమనీయం,రమణీయం తులసీ దామోదర కల్యాణం

*కట్టంగూర్, నవంబర్ 24,ప్రభాతవార్త*

కార్తీక శుద్ధ ద్వాదశి (చిలుకు ద్వాదశి) పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోనే ఏకైక లక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో శ్రీతులసీ దామోదరస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని వేద మంత్రోచ్ఛరణలు, భక్తుల జయజయ ధ్వనాల మధ్య నేత్రపర్వంగా నిర్వహించారు. తులసివృక్షం, ఉసిరి వృక్షాలను తులసి మాత, దామోదరస్వామి వారిగా అలంకరించి అమ్మవారిని స్వామివారికి కళ్యాణ తంతును జరిపించారు.ఆలయపూజారి శ్రీరామడుగు శ్రీనివాస్ శర్మ శశిరేఖా దంపతులు కళ్యాణ తంతును జరిపించారు. వేదమంత్రాలతో అమ్మవారిని స్వామి వారిని పెళ్లి కుమార్తె, కుమారులుగా ముస్తాబు చేసి అభిజిత్ లగ్నం ముహూర్తంలో వివాహం జరిపించారు. 'శ్రీతులసీ దామోదర స్వామికి జై...శ్రీలక్ష్మీ నారాయణ స్వామికి జై జై' అంటూ భక్త జనులు నామ స్మరణలతో మారు మోగించారు. అనంతరం అమ్మవారికి మహిళలు భక్తిశ్రద్ధలతో సారే సమర్పించారు. అనంతరం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని అయ్యగారికి దీపదానాలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో బండారు నాగమ్మ, ఇల్లందుల మనెమ్మ,శ్రీరామ సంధ్య,



కడవేరు పూలమ్మ, కృష్ణవేణి, మీలా పావని, పిల్లలమర్రి భవాని, గుండు రూప, పబ్బతి రాజ్యలక్ష్మి, కాపుగంటి రాజ్యం, ఇల్లందుల రాజ్యం, ఒరుగంటి భారతమ్మ, సూరిశెట్టి స్రవంతి, దోరేపల్లి పద్మ, పోగుల పూలమ్మ, చెరుకు శంకరమ్మ, గుండు వెంకన్న, శ్రీరామ వీరేష్, ఒరుగంటి హరిబాబు, రమేష్, రెడ్డిపల్లి సైదులు, చింతల రవీందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం 200 మంది భక్తులకు అన్నదానం చేశారు.

# నాటి ఉప ఎన్నికల మత్తు నుండి బయటపడని నేతలు.. ఓటర్లు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యంలో సాధారణ ఎన్నికలు అంటేనే ప్రజలు తమ తలరాతలను తామే రాసుకునే పవిత్రమైన రోజు దానికి భిన్నంగా రాజకీయ పార్టీల నేతలు ప్రజలను కులాల వారిగా.. మతాల వారిగా.. ప్రాంతాల వారిగా.. విభజిస్తూ ఎవరికి వారే ఆధిపత్యంతో అధికారమే లక్ష్యంగా దేనికైన ఒడగడుతున్నారు. రాష్ట్రంలో మరో 5రోజుల్లో జరుగనున్న సాధారణ ఎన్నికలలో 118 స్థానాలలో ఇప్పటికే దాదాపుగా ఎక్కువ శాతం నియోజకవర్గాలలో ఓటర్లు వారికి నచ్చిన పార్టీకి వారు మెచ్చిన నేతలకి ఓట్లు వేయడానికి డిసైడ్ అయిపోయారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో ఓటర్లు 80శాతానికి పైగా 5రోజులే సమయం ఉన్నప్పటికి ఇంకా పూర్తి స్థాయిలో ఏ రాజకీయ పార్టీకి ఓటు వేయాలో.. ఏ నచ్చిన వ్యక్తికి ఓటు వెయ్యాలో.. డిసైడ్ కాలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం 2021 ఆక్టోబర్ 30న జరిగిన మూడు మాసాల రాజకీయ రణరంగంలో ఆనాడు ఈ నియోజకవర్గ ప్రజలు ఎన్నికల చరిత్రలో.. చూడరాని వింతలు.. పడరాని పాట్లు, ఊహించని తాయి లాలు, వద్దన్న ఆనాడు.. ఇంటింటికి ధన ప్రవాహాలు..? ఆ ప్రవాహాలలో ఆనాడు నిండ తడిసిన నాయకులు, ఓటర్లు ఇంక ఆ మత్తునుండి ఈ నెల 30న జరుగుతున్న ఎన్నిక సమయం దగ్గర పడ్డ అందులో నుండి బయట పడలేకపోతున్నారు. ఎవరో వస్తారని...? ఏదో ఇస్తారని.. ఎక్కడో ఓటర్ల గుండెల్లో చిన్న ఆశలు ఇంక కొట్టుమిట్టాడుతూనే ఉన్నాయి. మరో మూడు రోజుల్లో ప్రచారాల హోరు ముగియనుండడంతో పోటీలో ఉన్న రాజకీయ పార్టీల నేతలు తమ ప్రత్యర్థుల అంచనాలను పరిగణలోకి తీసుకుంటూ కొన్ని మండలాలలో, కొన్ని గ్రామాలలో ఎక్కడ తమకు మైనస్గా ఉంది.. ఎక్కడ ప్లస్గా ఉంది.. ఏదిఎమైె నప్పటికి నియోజక ̆వర్గంలో ఉప ఎన్నికల నాటి సిత్రాలు ఓట్ల కోసం పునారావృతం అవుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తు న్నారు. ప్రచారాలు ముగియ దంతోనే ప్రలోభాలకు గురిచేస్తారని వాపోతు న్నారు. గ్రామాలలో ఇప్పటికే కొంత శాతం ఓటర్లు ఆయా పార్టీల ద్వితీయశ్రేణి నేతలను.. ఏం సంగతి..? ఏమైన ఉందా లేదా..? అంటూ నేతలను ఓటర్లు కుశలప్రశ్నలు అడుగుతున్నారు. మన ఓట్లయితే పైలంగ ఉంచండి.. నీకు ఏదో ఒకటి వత్తది.. మొత్తం ఓట్లు మనకే పడటట్లు చూడండి అంటూ ద్వితీయ శ్రేణి నేతలు ఓటర్ల నుండి భరోసా తీసుకుంటున్నారు.

# మద్యం బాటీల్ల స్వాధీనం

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. తనిఖీల్లో భాగంగా ఈర్యతండాలో పలు ఇళ్లను సోదా చేశామన్నారు. తండాలోని భూక్య హనుమ ఇంట్లో నిల్వ చేసిన మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీటి విలువ రూ.8960లు ఉంటుందన్నారు. మద్యం బాటీల్లను స్వాధీనం చేసుకొని నిల్వ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# కల్వకుంట్ల దీప్తి ఇంటింట ప్రచారం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని సంగెం గ్రామ మహిళలతో కల్వకుంట్ల దీప్తి ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ మేరకు కారు గుర్తుకు ఓటు వేసి కల్వకుంట్ల సంజయ్ని జరిగే ఎన్నికల్లో అత్యధిక మోజార్టితో గెలిపించుకోని కోరుట్ల నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసి దారిశెట్టి లావణ్య,వైస్ ఎంపీపీ చీటి స్వరూప, మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షురాలు గడికొపుల మాధురి,సర్పంచ్ చెప్యాల నర్సయ్య, జోగినిపల్లి సర్పంచ్ దుంపల నర్సు,ఉపసర్పంచ్ సాగరికశంకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు సుధావేణి భూమయ్య,మహిళలు పాల్గొన్నారు.చీ

# మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

**కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్బాబు**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రానికి చెందిన ఊడుత స్వరూప (40) గురువారం నాడు జమ్మికుంటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన కాం గ్రెస్ విజయభేరి సభకు హజరై తిరిగి వెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పైనుండి పడి తీవ్ర గాయాలపాలై హన్మకొండలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. సంఘటన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్బాబు హుటాహుటిన ఆసు పత్రికి చేరుకుని, మృతురాలి కుటుం బాన్ని పరామర్శించారు. స్వరూప కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటానని ప్రణవ్బాబు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనపై ప్రణవ్బాబు మాట్లాడుతూ ప్రమాదం జరగడం దూరదృష్టకరమని, తన మనస్సును కలిచివేసిం దన్నారు. స్వరూప ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని ఆయన కోరారు. ఈ సంఘటనపై ప్రతిపక్ష రాజకీయ పార్టీల వారు తనపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ ఇంటింటికి ప్రచారం.

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని గుల్దార్ మజీద్ ముందు శుక్రవారం నమాజ్ అనంతరం సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ముస్లిం సోదరులను కలిసి కౌశిక్ రెడ్డికి మద్ధతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పథకాలను తెలియజేస్తూ పాడి కౌశిక్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి. ఖదీర్, అక్బర్, రుస్తుం, రషీద్, సలీం, అంకూస్, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# జయముఖీలో అభిజ్ఞాత-23 ప్రారంభం

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

స్థానిక ముగ్దుంపురంలోని జయముఖీ అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల ఐఈఈఈ స్టూడెంట్ చాప్టర్, ఐఈఈఈ కాలోబరటెక్ సమన్వయ ఆధ్వర్యంలో రెండు రోజుల నేషనల్ లెవల్ టెక్నికల్ ఫేస్ట్ అభిజ్ఞాత -23 వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి ముఖ్య అతిథి ఎన్ఐటిడబ్ల్యూ వరంగల్ ప్రొఫెసర్ శివర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శివవర్మన్ మాట్లాడుతూ ఏఐఎంఎల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం గురించి క్లుప్తంగా వివరించి, విద్యార్థిని విద్యార్థులు పలు సాంకేతిక కార్యక్రమాల్లో పాల్గొని తమ నైపుణ్యాన్ని ఉన్నత విద్యలో రానించలని తద్వారా ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నని తెలియజేశారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెషీన్ లెర్నింగ్ తయారీ విధానంలో ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శ్రీనివాస



రావు, అకాడమీ డీన్ ఎండీ హమీద్ పాషా, అభిజ్ఞాత ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అండ్ ఈఈఈ విభాగ అధిపతి రజినికుమార్, డబ్ల్యూఐఈ అడ్వైసర్ డా.సంధ్యారాణి, సీఏఎస్ అడ్వైసర్ డా.షేక్ మస్తాన్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 9వ రోజు కొనసాగిన మహా అన్నదానం

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణం యందు శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో 23వ మండల పూజ మహా అన్నదాన కార్యక్రమంలో 9వ రోజు కొనసాగుతూ దాతలుగా పబ్బ శివ దీప్తి, గట్టు మహేష్ బాబు పెళ్లిరోజు సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు ఎస్‌డి మిషాల్ జన్మదిన సందర్భంగా తల్లి జీను కేరళ వాస్తవ్యులు ఆలయ చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలను స్వీకరించి



స్వామివారి అభిషేకాలలో భాగంగా నైవేద్యం సమర్పించి మాలధర స్వాములకు ఘనంగా అన్నదానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మాదారపు చంద్రశేఖర్ గుప్తా, దొడ్డ రవీందర్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య , చింతల కమలాకర్ రెడ్డి, శింగిరికొండ వేణు గోపాల్ గుప్తా, పాలకుర్తి శ్రీనివాస్ గుప్తా, దొడ్డ వేణు గుప్తా, మల్యాల రాజు గుప్తా, శ్రీరాముల కార్తీక్, మిడిదొడ్డి బాబురావు, చిలువేరు వెంకటరాజ్యం సత్తెమ్మ, అపరాధపు కుమారస్వామి, కొల్లూరి లక్ష్మీనారాయణ, కాట రఘు, ఆలయ గుమస్తాలు దేశి రాము, పూల శ్రీధర్, భరత్, తివారి సాహు, ఆలయ కమిటీ, వంటశాల గోపి లక్ష్మిల బృందం, భక్తులు, గురుస్వాములు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వాహణపై అధికారులకు శిక్షణ



నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా వరంగల్ ఎల్‌బీ కాలేజిలో నిర్వహించిన పోలింగ్ అధికారులకు ట్రైనింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌లో నర్సంపేట ఆర్వో కే.కృష్ణవేణి శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి ట్రైనింగ్ నిర్వాహణను పరిశీలించారు. ఈ ట్రైనింగ్ సెంటర్‌లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్దన్నపేట, పరకాల నియోజకవర్గాల పోలింగ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని పోలింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి మాస్టర్స్ ట్రైనర్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 697కు గాను 688 పోలింగ్ అధికారులు ఈ శిక్షణకు హాజరయ్యారు. అందులో 282 మంది పోలింగ్ అధికారులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం తహసీల్దార్, ట్రైనింగ్ నోడల్ అధికారి కిరణ్‌కుమార్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి రవిచంద్ర పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు ఐక్యం కావాలి



దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త

ముదిరాజ్‌లు చేయి చేయి కలిపి నిరంతరం శ్రమించాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిళి అన్నారు. మండలంలోని నాచినపల్లి, చాపలబండ గ్రామంలో ముదిరాజ్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌ల అభివృద్ధికి ఎంతో కృషి చేసిందన్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలు, ద్విచక్ర వాహనాలు, టాటాఏసీలు అందజేయడం జరిగిందన్నారు. నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. మండల అధ్యక్షుడు పల్లె రమేష్, మత్స్యశాఖ అధ్యక్షులు ఓరుగంటి కుమారస్వామి, బండారి కొమురయ్య, ఓరుగంటి అశోక్, ఓరుగంటి తిరుపతి, రాసమల్ల ప్రకాష్, బోల్ల సాంబయ్య, బండారి రాము, రవి, ఉపేందర్, బండారి సాంబయ్య, ముత్యాల స్వామి, రాజు, రాజబాబు,గణేష్, బుచ్చయ్య, నరేష్, సురేష్ సతీష్,రవి తదితరులు పాల్గొన్నారు.

# అనాథగా మిగిలాను.. ఆదుకోవాలంటూ వేడుకోలు

చెన్నారావుపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

నా అనే వారు ఎవరు లేరని ఆపై ఆర్థిక ఇబ్బందులు కనీస నీడ నిల్వలేక అనాథగా మిగిలానని ఓబాధితురాలు ఆదుకోవాలని వేడుకుంటున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన అనుమాండ్ల శోభ వీరస్వామి దంపతులకు సొంత ఇల్లు లేక గ్రామంలో కిరాయికి ఉండేవారమన్నారు. ఇదే క్రమంలో తన భర్తకు లెప్రసి వ్యాది సోకడంతో కిరాయి ఉండనివ్వక చెట్లకిందే గడిపామన్నారు. ఇదే విషయంపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన జిల్లా అధికారులు



గ్రామానికి చేరుకున్నారన్నారు. వెంటనే వారిని వరంగల్‌లోని సహృదయ అనాథ ఆశ్రమంలో చేర్పించారన్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి భర్త వీరస్వామి మృతిచెందాడన్నారు. దీంతో ఆశ్రమంలో ఉండలేక ఊరిపై మమకారంతో ఉప్పరపల్లికి వచ్చిందన్నారు. ప్రస్తుతం పలు వురి ఇండ్లల్లో పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుందన్నారు.

### ఆదుకోవాలంటూ వేడుకలు...

కాగా అభాగ్యురాలు శోభ తనను ఆదుకోవాలంటూ వేడుకుంటుంది. నా అనే వారు ఎవరు లేక బంధువులు చేరదీయక నాకు ఊరే సర్వస్వం అంటుంది. కనీసం ప్రభుత్వం నుండి ఇల్లుకాని ఆసరా పెన్షన్ కాని, రేషన్ కార్డు సౌకర్యం ఇంత వరకు లేదంటున్నారు. కాగా గ్రామస్తులు కానీ, దాతలు కాని ప్రభుత్వం స్పందించి తనకు అండగా నిలువాలంటుంది. చనిపోయేంత వరకు తన గ్రామంలో ఉంటానని ఇందుకు గ్రామస్తులు తనకు సహకరించాలని వేడుకుంటుంది.

## 17వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించిన దార్లరమాదేవి



నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త

పెద్దన్న గెలుపే ధ్యేయంగా శుక్రవారం నర్సంపేట మున్సిపాలిటీ 17వ వార్డులో పట్టణ బిఆర్ఎస్ మహిళ ఇంచార్జ్ దార్ల రమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.17వ వార్డులోని ప్రతి ఒక్కరూ పెద్దన్న గెలుపుకై మేము సైతం అంటూ ముక్తకంఠంతోటి ముందుకు వస్తున్న 17వ వార్డు ప్రజలు ఈ నెల 30వ తారీఖు రోజు కారు గుర్తుపై ఓటు వేసి పెద్దన్న గెలిపిస్తామని ప్రజలు చెప్తున్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ మహిళ అధ్యక్షురాలు వాసం కరుణ, 17వ వార్డు కౌన్సిలర్ గోలియా నాయక్, టిఆర్ఎస్ నాయకులు మరియు మహిళా నాయకులు గాద శైలజ, వడ్లకొండ స్వరూప, సరిత, స్వాతి, రేణుక, రజిని, సాంబలక్ష్మి, రజిత, మహిళ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరుకున్న చల్ల కరుణాకర్

నర్సంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త



సొంత గూటికి చల్ల కరుణాకర్ చేరుకున్నారు.బిఆర్ఎస్ పార్టీలోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజన్‌తో ముందుకు పోయే నాయకుడని అన్నారు.ఆ నాయకుని ఆధ్వర్యంలోనే బిఆర్ఎస్‌లో ఉంటానని చెప్పి కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేత కండువా కప్పుకున్నారు.జై తెలంగాణ అని చల్ల కరుణాకర్ జై కొట్టారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, నవంబర్ 24, ప్రభాతవార్త



మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన కందికొండ రాజు ఇటీవల కాలుజారీ పడగా తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఎలా గాయాలయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాషం పోషాలు ఎంపిటిసి మోర్తాల రాజు, నర్సంపేట మార్కెట్‌కమిటి డైరెక్టర్ తోటకూరి రాజు, కందికొండ రవీందర్, బొమ్మెనబోయిన శోభన్, నల్లబెల్లి శోభన్, బొమ్మెన శ్రీశైలం, కుడుతల రాజీరు, లవకుమార్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు సృష్టికర్త కెసిఆర్ : బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి





**బీబీనగర్ ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడలేని విధంగా రైతుల సంక్షేమం కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్ ది అని భువనగిరి బి ఆర్ ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు మండలంలోని ఎర్రబెట్టి తండా అన్నంపట్ల యాపగాని తండా గూడూరు జైనపల్లి గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలు లేని తెలంగాణగా తీర్చిదిద్దేందుకు రైతుల సంక్షేమం కోసం రైతుబంధు రైతు బీమా వంటి అనేక పథకాలు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు లేదు హైదరాబాద్లో కర్ఫ్యూ లేదని అన్నారు డబ్బు కంటే రైతు ప్రయోజనాలు ముఖ్యమని అన్నారు రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ భరోసా ఇస్తుందని అన్నారు. రైతులకు ఎకరాకు 16 వేల రైతుబంధు రూపాయలు అందిస్తుందని అన్నారు. గతంలో గ్యాస్ ధర 300 ఉంటే బిజెపి ధర్నాలు చేసిందని ఆ ప్రభుత్వం వచ్చాక గ్యాస్ ధర 1100 పెంచారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 400కే గ్యాస్ ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకంటే మా మేనిఫెస్టో చాలా బెటర్ అని అన్నారు. కెసిఆర్ చేతిలోనే తెలంగాణ భద్రంగా ఉంటుందని కెసిఆర్ అంటే ప్రజలకు నమ్మకం అని మళ్లీ గెలవడం ఖాయమని అన్నారు. కళ్ళతో చూసినవి నమ్మండి చెవులతో విన్నవి నమ్మకండి అని అభివృద్ధిని చూసి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో దళిత బంధు ఎవరికి ఇవ్వలేదని, దళిత బంధు పథకం అందరికీ ఇస్తామని తెలిపారు. ఎన్నికల ముందు వచ్చి గ్రామాల్లో హడావుడి చేస్తూ మాయమాటలు చెబుతూ కాలం వెళ్లదీసీ ఓట్లు అయిపోగానే పత్త లేకుండా పోయే వారి మాటలు నమ్మొద్దని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొనే మీ కుటుంబంలోని మీ అందరివాడిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ రోడ్, జడ్పిటిసి గోలీ ప్రణీత పింగల్ రెడ్డి, రైతు సమన్వయ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శి రాచమల్ల శ్రీనివాసులు చింతల సుదర్శన్ రెడ్డి సర్పంచులు బొక్క వసుమతి మురిగాడి బాల మల్లేష్ ఎంపీటీసీ తోర్పు నూరి స్వప్న రాజశేఖర్ గౌడ్ నాయకులు గోలి పింగల్ రెడ్డి, మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, చీర ఐలయ్య, నారగోని మహేష్ గౌడ్, తంతరపల్లి అంజయ్య గౌడ్ సోమ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



# ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌కే ఓటు వేయాలి



**తుంగతుర్తి, నవంబర్ 24 ప్రభాతవార్త:** ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్‌కే ఓటు వేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిషోర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళలు తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. వెలుగుపల్లి, కేశవపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మరొక మారు కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపిస్తే రైతుబంధు ఎకరానికి రూ.16వేలు, ఆసరా పెన్షన్లను 5వేలకు పెంచడం జరుగుతుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కరువు కాటకాలతో బీడు భూములతో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతంలో 95000 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందన్నారు. కెసిఆర్ పరిపాలనలో నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకుందని మరింత అభివృద్ధి జరగాలంటే మరోమారు కారు గుర్తుపై ఓటు వేసి రాష్ట్రంలో కెసిఆర్‌ను ముఖ్యమంత్రిగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను మరో మారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరిగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, వైస్ ఎంపిపి మట్టపల్లి శ్రీశైలం, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ దొంగర శ్రీనివాస్, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, మామిడి వెంకన్న, ఎంపిటిసి కవిత, గౌడ్‌చర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు



**మిర్యాలగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ముస్లీం మైనార్టీల సంక్షేమాభివృద్ధి జరుగుతుందని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రామచంద్రగూడెం, సీతారాంపురం, షాబూనగర్ తదితర ప్రాంతాల్లోని మసీద్ ప్రాంగణాల్లో ముస్లీం మైనార్టీలను సిట్టింగ్ ఎమ్మెల్యే భాస్కర్‌రావు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లీం పెద్దలతో ముచ్చటించారు. ఎమ్మెల్యే అభ్యర్థి భాస్కర్‌రావు మాట్లాడుతూ తెలగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత అన్ని మతాల ప్రజలు సామరస్యంతో జీవనం కొనసాగిస్తున్నారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలను నెలకొల్పి విద్యాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. షాదీముబారక్ పథకం ద్వారా అడబిడ్డలకు సాయం అందిస్తున్నామన్నారు. మైనార్టీ బంధు పథకం ద్వారా ఉపాది అవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. మైనార్టీలకు విదేశీ విద్య కోసం చేయూతనివ్వడం జరుగుతుందన్నారు. ముస్లీం మైనార్టీలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి, ఎన్‌డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, నల్లమోతు చైతన్య, సీనియర్ నాయకులు ఖాజామెహినోద్దీన్, మదార్‌బాబా, జొన్నలగడ్డ రంగారెడ్డి, జడ్‌పి కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, కరీం, మగ్దూంపాషా, చీదెళ్ల శ్రీనివాస్, మతపెద్దలు పాష, అహ్మద్‌చావుస్, ముఫ్తీఇమ్రాన్, ముఫ్తి అక్రమ్, కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



# కరెంటు వెలుగులు కావాలా.. కాంగ్రెస్ చీకట్లు కావాలా..

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కరెంటు వెలుగులు కావాలా కాంగ్రెస్ చీకట్లు కావాలా ప్రజలు ఆలోచించుకోవాలని కోదాడ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. పొరపాటున ఆ పార్టీకి ఓటు వేస్తే అంధకారం అవుతుందని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసున్న మహారాజు అన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. ఆసరా పెన్షన్లను పెంచుతున్నారని, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్లు, రైతుబంధు కింద ఇచ్చే నిధులు పెంచుతామని ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారని చెప్పారు. అదేవిధంగా రూ.400లకే గ్యాస్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పేద కుటుంబాల పిల్లలకు కళ్యాణ లక్ష్మీ, షాదీముబాకర్ అమలు చేశామన్నారు. కంటి వెలుగు ద్వారా వెలుతురు నిచ్చారని చెప్పారు. మన సమస్యలు మనమైతెనే పరిష్కరించుకోగలుగుతాం, మన కారు గుర్తుకు ఓటేసి మన కేసీఆర్‌ని గెలిపించుకొని మరిఒంత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందకు తీసుకెళ్తానని అన్నారు. ఒక్కసారి అవకాశం కోసం కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఆపద మొక్కులు మొక్కుతోంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పది అవకాశాలు ఇచ్చారు. కానీ వారు పదవులను అనుభవించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదు అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పట్టా అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణాన్ని తీసుకోవడం కోసమే ఫ్లాగ్‌మార్చ్

## -ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి




**మోత్కూర్ ప్రభాతవార్త :** మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని బుజాపురం గ్రామంలో మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామంలో ప్రశాంతం వాతావరణాన్ని తీసుకోవడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు - దేవభక్తుని పాపారావు

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని ప్రముఖ ఆర్థిక రంగ నిపుణులు దేవభక్తుని పాపారావు అన్నారు.శుక్రవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాయలం ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఉద్యోగ ఉపాధి స్థితిగతులపై విద్యార్థులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ రంగంలో ఉపాధి అవకాశాలు నానాటికి మృగ్యమవుతున్నాయని, విద్యావంతుల్లో ఉద్యోగిత నైఊపుణ్యాలు సైతం కొరవడటం ఒక విపత్కర పరిణామం అన్నారు.ప్రస్తుతం దేశంలో ఆయా రంగాల్లో ఉపాధి రంగాల్లో ఉపాధి అవకాశాలను విద్యార్థులకు వివరించారు. దేశం సైతం సేవా రంగంతో పాటు నానాటికి కనుమరుగవుతున్న ఉత్పత్తి రంగంలో దృష్టి సారించడం ఉపాధికి బాటలు వేస్తుందని అన్నారు. పారిశ్రామిక, వ్యవసాయ, సేవా రంగాల్లో పెట్టుబడులు రావాలంటే ప్రజల కొనుగోలు శక్తి ఆదాయాల నెరుగుదలకు సహ సంబంధాల రిత్యా వీటిపై అవగాహనతో ప్రభుత్వ విధానాల రూపకల్పన జరగాలన్నారు.యువకులు ఆవిష్కరణల వైపు దృష్టి సారించి పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో ఉపాధిఅవకాశాలు మెరుగుపరచాలని అన్నారు.నేడు కృత్రిమ మేధా



కారణంగా ఉపాధి అవకాశాలపై ప్రభావం పబనున్న రిత్యా యువత అప్రమత్తమై సాంకేతికను పురోభివృద్ధికి ఉపయోగించాగలిగే నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, విద్యావేత్త మారం గోపాల్ రెడ్డి, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా॥కె.అంజిరెడ్డి, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా॥ప్రశాంతి, డా॥మారం వెంకట రమణారెడ్డి, డా॥పండరయ్య ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలన దేశానికే దిక్సూచి

ఆలేరు, నవంబర్ 24, ప్రభాతవార్త:

సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి సాధనలో తెలంగాణ దేశంలో అన్ని రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తుందని ఆలేరు నియోజకవర్గం ఎస్వీఆర్ ఫౌండేషన్ అదినేత సారబుట్ల వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో బారి ఎత్తున కార్యకర్తలు నూతన ఉత్సాహంతో గెలుపొందుతారని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పెరిగింది కాబట్టి సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పాలన, పథకాలు దేశానికి ఒక దిక్సూచిలా ఉపయోగ పడుతున్నాయి అన్నారు. దేశంలో ఉన్న మిగతా రాష్ట్రాల వారు తెలంగాణ అభివృద్ధి చూసి ఆశ్చర్యపోతున్నారని, పథకాలు ఎలా అమలు చేస్తున్నారని



అడుగుతున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతకు ఓటు వేసి ఆశీర్వదించాలని హ్యాట్రిక్ పాలనతో అభివృద్ధిని మరింత ముందుకు వెళ్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, ఏఎంసీ డైరెక్టర్ కుండే సంపత్, సింగల్ విండో డైరెక్టర్ కుళ్ల సిద్దులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్ కుల్ల వెంకటేస్, వార్డు అద్యక్షులు వస్పరి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత


నూతనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త:



మండల పరిధిలో మిర్యాల గ్రామానికి చెందిన వేల్పుల గంగమ్మ అనారోగ్యంతో బాదపడుతూ ఇంటి వద్ద చికిత్స పొందుతున్న ఆమెను శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వారికి పీఏసీహెచ్ చైర్మన్, సర్పంచ్ కనకటి సునీత వెంకన్న బాదితురాలని పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మన్ కనకటి పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, గ్రామశాఖ అధ్యక్షులు పెద్దింటి మధు, బోయిని బచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల గుర్తు చిన్నగా ఉంది - పురం

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో భాగంగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న పురం సంతోష్ కుమార్ తనకు కేటాయించిన డోలీ (పల్లకి గుర్తు) చాలా చిన్నగ ఆఉందని దీనిని పరిశీలించి సరిచేయాలని ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మెమొరాండంను సమర్పించారు.సీరియల్ నెం.8లో తన గుర్తును కాస్త పెద్దగా చేసి రంగు మంచిగా కనబడేలా చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కాలజ్ఞాని జన్మదిన వేడుకలు

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త



సృష్టికర్త కాలజ్ఞాని శ్రీశ్రీ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వ జన్మదివ శుభసందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పంచామృతాభిషేకములు నిర్వహించి స్వామి అమ్మవార్లను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దాతలు పెందోట సోమయ్య ఉమా, గుంటోజు రమేష్ సౌజన్య,చొల్లేటి శ్రీనివాసాచారి ప్రశాంతిల సహకారంతో నూతన పట్టువస్త్రాలంకరణ అలంకారాలు నిర్వహించారు అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

# మహాలక్ష్మి ఆలయంలో కుంకుమార్చనలు

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని కక్కిరేణి - మాంద్ర శివారులో అత్యంత అరుదుగా కనిపించే ఇటీవలి నూతనంగా నిర్మించబడిన శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో కార్తీక మాసం క్షీరాబ్ది ద్వాదశి సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆలయ చైర్మన్ ఉంద్ర లింగారెడ్డి భాగ్యమ్మ దంపతుల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని అర్చకుల పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు.అమ్మవారి సన్నిధిలో నిత్యం నిర్వహించే కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని ఆమె కృపకు పాత్రులు కావాలని చైర్మన్ తంపతులు కోరారు.



# సోమవారం మాస కళ్యాణం

నార్కట్‌పల్లి, నవంబర్ 24 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని ఈ నెల 27వ తేదీన నార్కట్‌పల్లి మండల కేంద్రంలో గోపలాయిపల్లిలో హరిహర క్షేత్రం శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో మాస కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మొహన్‌రెడ్డి రాజేశ్వరి దంపతులు, మేనేజర్ నాగిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు.

# నమ్మిన పార్టీకి మోసం

ఆలేరు, నవంబర్ 24, ప్రభాతవార్త:



తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేసి కసాయి కాంగ్రెస్‌లో చేరిన కొల్లూరు గ్రామ సర్పంచ్ కొటగిరి జేయమ్మకు గ్రామ ప్రజలు బుద్ధి చెప్తారని మండల పార్టీ అద్యక్షులు గంగుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొల్లూరు గ్రామంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సర్పంచ్ తన రాజకీయ లబ్ది కోసం తల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీ మారి కాంగ్రెస్‌లోకి చేరారని మండిపడ్డారు. అధికార పార్టీ ఆయంలో అభివృద్ధి పనులు గ్రామానికి చేయించుకొని కాంగ్రెస్ అభివృద్ధి చేసిందని గ్రామంలో ప్రచారం చేయడం సరైనది కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామానికి చేసింది ఏమీ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అద్యక్షులు జనగాం వెంకటపాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కిష్ణయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కోటగిరి పాండరి, యువజన విభాగం మండల అద్యక్షులు ఐలి కృష్ణ, పాల సెంటర్ చైర్మన్ దారా సురేస్, డైరెక్టర్ గంగరాజు రామకృష్ణ, గాజుల చంద్రయ్య, కోటగిరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకుల సంతాపం

పెన్‌పహాడ్, నవంబర్ 24, ప్రభాతవార్త:



మండల పరిధిలోని భక్తాలపురం గ్రామ సర్పంచ్ ఎర్రం శెట్టి ఓంకార్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా ఆయన మృతి పట్ల కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి మృతదేహార సందర్శించి ప్రగాడ సంతాపం తెలిపారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ అద్యక్షులు తూముల సురేష్‌రావు, ఎర్రం శెట్టి వెంకటేశ్వర్లు, చింతం వెంకటేశ్వర్లు, తోగరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓంకార్ మృతి పట్ల బీఆర్ఎస్ నాయకుల సంతాపం

**పెన్‌పహాడ్, నవంబర్ 24, ప్రభాతవార్త:** మండలంలోని భక్తాలపురం గ్రామ సర్పంచ్ ఎర్రం శెట్టి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా ఆయన మృతి పట్ల ఎంపీపీ నెమ్మాది బిక్షం తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన మృత్యాన్ని



సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాడ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో నాయకులు నల్లపు రామ్మూర్తి, జుట్టు కొండ గణేష్, నాతాల జానకిరాంరెడ్డి, బుస రామయ్య, నిలాల సతీష్, నెమ్మాది అడివయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అక్కడకు శుక్రవారం వెళ్లగా గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ బలప రిచిన అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డిని అత్య ధిక మెజా రిటీతో గెలిపించాలని, రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికా రంలో ఉంటేనే, కెసిఆర్ ముఖ్య మంత్రిగా కొనసాగి తేనే రాష్ట్రం అభి వృద్ధి చెందుతుందని అన్నారు. పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రైతు బంధు, రైతు బీమా, 24గంటల కరెంట్, కల్యాణ లక్ష్మి, పెన్షన్ లాంటి మరెన్నో పథకాలు ప్రతి పేద, ధనిక కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని, ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి దాసరి మనోహర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కే మా మద్ధతు

**- మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం**

చందుర్తి, ప్రభాతవార్త.



వేమలువాడ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు తమ మద్ధతు ప్రకటిస్తున్నట్లు మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో మాజీ సర్పంచ్‌లు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మాజీ సర్పంచ్‌లము పూర్తి మద్ధతు తెలుపుతున్నట్లు మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు దేవయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం తమ డిమాండ్స్‌ను పట్టించుకోవడం లేదని, మాజీ సర్పంచ్‌ల ఆవేదనను అర్థం చేసుకొని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పెన్షన్లు అందజేస్తామని తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంపునూరి మల్లేశం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి బుర్ర మల్లేశం గౌడ్, జిల్లా కార్యదర్శి ఎరెల్లి నారాయణ, దొంటి మల్లారెడ్డి, చంటి దేవదాసు, ఇందూరి దేవదాసు, బొడిగ వరయ్య, మర్రి మల్లేశం తదితరులున్నారు.

# ఓటర్ల వివరాలు సేకరిస్తున్న పార్టీలు

**- డబ్బుల పంపిణీకి రంగం సిద్ధం**

చందుర్తి, ప్రభాతవార్త.

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లోని డబ్బులు పంచేందుకు వివరాలను ఆయా పార్టీల నాయకులు సిద్ధం చేస్తున్నారు. వేములవాడ నియోజక వర్గంలో ప్రధాన పార్టీ అభ్యర్థుల మధ్య పోటీ తీవ్రంగా ఉండడంతో గెలుపు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. మాస్ ఓట్లను రాబట్టేందుకు ఆయా గ్రామాల్లోని పార్టీ నాయకులు బూత్‌ల వారీగా వివరాలు సేకరిస్తున్నారు. గెలుపు కోసం అభ్యర్థులు ఒక్కొక్క ఓటుకు రూపాయలు 3వేలు పంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పార్టీ కార్యకర్తల ద్వారా తెలిసింది. పార్టీకి అనుకూలంగా ఉన్న పరిమితి ఓట్లకు డబ్బులు పంచేందుకు ఏర్పాటు చేసుకున్నారు. పోలింగ్ ఒక రోజు ముందు నేరుగా ఓటర్ ఇంటికి వెళ్లి స్థానిక నాయకులు డబ్బులు పంచేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

# విద్యార్థినీలకు రాష్ట్ర స్థాయి పురస్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 15న ప్రతి విద్యార్థి తమ వంతు బాధ్యతతో ఒక చెట్టు నాటి భూతలమును కాపాడవలెను అనే అంశంపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో గాయత్రి డిగ్రీ, పిజి కళ్యాశాల విద్యార్థినీలు బయోటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థిని కూన పల్లవి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం, జిల్లా స్థాయిలో మొదటి స్థానం, బికాం తృతీయ సంవత్సరం విద్యార్థిని తరుణ్ణుం ఖాతున్ జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంను కైవసం చేసుకున్నారు. వీరికి సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షులు బి.వెంకటస్వామి, జిల్లా బాల వికాస్ కో ఆర్డినేటర్ బీమవరపు జ్యోతి, జిల్లా సేవా దళ్ కో ఆర్డినేటర్ వై.హన్మంత రావు బహుమతులు ప్రదానం చేశారు. వీరిని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ అభినందించారు.



# కాంగ్రెస్ ఓటేస్తే నట్టేట మునిగినట్టే

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :





కాంగ్రెస్ పార్టీకి నట్టేట మునిగినట్టేనని ఎమ్మెల్యే అన్నారు. కాల్వశ్రీరాంపూర్,కూరారం,గంగారం గ్రామాలలో శుక్రవారం ఇంటింటా ప్రచారంలో అనంతరం ఆయన మాట్లాడుతూ 45 అధికారంలో ఉన్న కాంగ్రెస్ అనినీతి అక్రమాలు తప్ప ప్రజా సంక్షేమం కోసం రైతుల సంక్షేమం కోసం ఎలాంటి పథకాలను అమలు చేయలేదని విమర్శించారు. కొట్లాడి సాధిచిన తెలంగాణ కోసం టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షమ్రు పథకాలను అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. రైతుబంధు రైతు బీమా ,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్,బాసర పెన్షన్లు 400 కి గ్యాస్ సిలిండర్లు,రేషన్ షాపుల్లో సన్న బియ్యం రైతుబంధు 16 వేలకు పెంపులాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న టిఆర్ఎస్‌కు ఓట్లు వేద్దామా అవినీతి అక్రమాలతో కూడిన కాంగ్రెస్‌కు ఓటు వేద్దామా మీరే ఆలోచించుకోవాలని కోరారు. దాసరికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. అనంతరం వివిధ పార్టీల కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలోకి కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూనేటి సంతప్‌యాదవ్,జెడ్పిటిసి వంగత తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ పురుషోత్తం,సత్యనారాయణరెడ్డి,కొనుకటి మల్లారెడ్డి,కదురు మానస సతీష్,మండల అధ్యక్షుడు గొడుగు రాజకొమురయ్య, ఎంపీపీటీ సుముఖం నిర్మల మల్లారెడ్డి,ఉపసర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు ఇనిగాల పుష్పలత,ఆవుల తిరుపతి,చంద్రయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి శుక్రవారం పట్టణంలోని స్థానిక పలు కాలనీలో ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గం గతంలో కంటే ఎంతో అభివృద్ధి చెందిందనని, దాసరి మనోహర్ రెడ్డి చొరవతో పెద్దపల్లిలోని అన్ని మండలాలు సిసి రోడ్లు, డ్రైనేజీలు పలు అభివృద్ధి పనులు ఎన్నో చేసిన ఘనత ఎమ్మెల్యే దాసరికే దక్కిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని, అందరికీ అన్ని సంక్షేమ పథకాలు అదాయని, ఎంతో మంది కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సెలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరిఖనిలో నిరుద్యోగులు వినూత్నమైన ప్రచారం

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనిలో నిరుద్యోగులు కాంగ్రెస్ తరుపున వినూత్నమైన ప్రచారం చేశారు. తెలంగాణ వచ్చి 10 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని, టిఆర్ఎస్ పార్టీకి గానీ, అలాగే గోదావరిఖనిలో ఆర్ఎఫ్‌సిఎల్‌లో 8 నుంచి 11లక్షల వరకు ఉద్యోగాలు అమ్ముకున్న కోరుకంటి చందర్‌కు కానీ ఓటు వేయకుండా, గెలిచిన సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటించేందుకు కృషి చేస్తానన్న కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు ఓటు వేసి దీవించాలని స్థానిక లక్ష్మినగర్‌లో శుక్రవారం కాళ్లు మొక్కుతూ విద్యార్థి నాయకుడు దాసరి విజయ్ ప్రజలను ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో కాల్వ లింగస్వామి, మహంకాళిస్వామి, తిప్పారపు శ్రీనివాస్, దీటి బాలరాజు, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, సాంబమూర్తి, జున్ను మహేష్, కాసు మహేష్, సోమేష్, బొంతల లచ్చన్న, ఎన్ఎస్‌యుఐ దారవేణి ప్రశాంత్ తదితరులున్నారు.

# దాసరి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి టిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని శుక్రవారం ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మారం కొమురయ్యయాదవ్,బత్తిని శ్రీనివాస్‌గౌడ్,గీత, మహేందర్, ఇరుగురాల ప్రశాంత్,రాజు,మల్లేశంతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఆలేరు నియోజవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం మల్కాపూర్, పల్లెపహాడ్, రుస్తాపూర్, రాంపూర్, ములకలపల్లి, గంగారం తండా, కిమియా తండా, తిరుమలపురం, మంచోడు మామిళ్ల గ్రామాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మనిషి పుట్టినప్పటి నుండి చనిపోయేంతవరకు ప్రతి ఒక్కరికి అవసరమయ్యే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. 30వ తారీకు జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి లక్ష్యంగా కేసీఆర్ ముందకు సాగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు పోగుల ఆంజనేయులు, సోక్కుల మోహన్ రెడ్డి, నాంసాని సత్యనారాయణ, అమలా బాలకృష్ణ, ఇమ్మడి మల్లప్ప, రామోజీ నాయక్, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, సాగర్ల వాణి పరమేష్, వెన్నకూచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, రమావత్ మంజుల మహేందర్ నాయక్, వంగరి లావణ్య నారాయణ, మాజీ ఎంపీపీలు బోరెడ్డి రామిరెడ్డి, అబ్బూరి రవీంద్రనాథ్ గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్లు, ఏఎంసీ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి సునీతకు మద్దతు తెలిపిన మాదాపూర్ మైనార్టీలు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి మైనార్టీ నాయకులు ఆలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వి నిఖిల్ మాట్లాడుతూ.. భారతదేశంలో 28 రాష్ట్రాలుంటే కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే కేసీఆర్ పాలనలో మైనార్టీలు సంతోషంగా ఉన్నారని, షాది ముబారక్, మైనార్టీ బంధు, రంజాన్ కానుకలు, ఖబరస్థాన్ నిర్మాణాలు లాంటి ఎన్నో పథకాలు పెట్టి మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపారు అని అన్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ గ్రామంలోని మైనార్టీలు మాట్లాడుతూ.. కేసీఆర్ అన్ని విధాలుగా మమ్మల్ని ఆదుకుంటున్నారని, మాదాపూర్ మైనార్టీలు నూటికి నూరు శాతం కారు గుర్తుకే ఓటు వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సీత రాజు, వార్డు మెంబర్ సిద్దేంకి మహేష్, మాదాపూర్ మస్జిద్ అఫీసాబ్ జంషేద్, మైనార్టీ అధ్యక్షుడు గౌస్, బషీర్, అజీజ్, మండల మైనార్టీ జనరల్ సెక్రటరీ సర్వర్, యూసుఫ్, యునిస్, ఇలియస్, ఇస్మాయిల్, ఇర్ఫాన్, జునైద్, ఆలేరు యూత్ జనరల్ సెక్రటరీ మహాదేవుని భాను,సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో ఇంటింటికి లబ్ధిదారులు

**రాజాపేట ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు ఉన్నారని, అవి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. రాజాపేట మండల కేంద్రంఓల శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఓటర్లకు చూపిస్తూ జోరుగా సాగింది. ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలంటూ ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రేగు సిద్ధులు, బిల్ల శ్రీనివాసులు, సట్టు తిరుమలేశ, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, ఎడ్ల బాలలక్ష్మి, ఆడెపు రమాదేవి, ఎర్రగోకుల రాజు, మంచాల వీరేశం, చంద్రయ్య, గుర్రం నరసింహులు, మోత్కుపల్లి ప్రవీణ్, బిళ్ళకుదురు రాజు, సట్టు సిద్ధులు, గొల్లపల్లి సాయి, మాడిశెట్టి సత్యనారాయణ, ఎర్రగోకుల కృష్ణ, సకినాలు ఉపేందర్, గుంటి రాజయ్య, సిరి రంగ మహేష్, గజ్జల రాజు, కోయ బాలరాజు, చింతల కోటయ్య, గుర్రం బాబు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న గోపరాజుపల్లి బీఆర్ఎస్ ముఖ్యనాయకులు



**వలిగొండ ప్రభాతవార్త:**
మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కీసర్ల మహేందర్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు చిల్లర స్వామి, పాలకూర్ల అంజయ్య, మచ్చేందర్ గౌడ్‌లు తన అనుచరులతో ఎంపీటీసీ నీలం లలిత బాబురావు ఆధ్వర్యంలో భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి అనిల్ కుమార్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి, అండగా ఉంటానని భరోసానిచ్చారు. పార్టీలో సుమారు 50 మంది చెరారు. పార్టీలో చేరిన వారు పులగుర్ల కొండల్ రెడ్డి, ఎనుగుల లింగయ్య, పర్వతాలు హనుమయ్య, పాలబోయిన రాములు, నల్లబోలు ధర్మేందర్, కోమటిరెడ్డి పద్మారెడ్డిలు ఉన్నారు. ఇంకా 2,3 రోజుల్లో 100 మంది చేనున్నట్లు విశ్వాస సమాచారం. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, జెల్ల నరేందర్, పాలకూర్ల మల్లేశం, కోమటిరెడ్డి, మల్లారెడ్డి, సంగిశెట్టి రమేష్, ఎనుగుల విష్ణు పాల్గొన్నారు.

## బేగంపేటలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండలం బేగంపేటలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇంటింటా కారు గుర్తుకు ఓటు వేయాలని శుక్రవారం కోరారు. ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భోగ హరినాథ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా మధ్య తరగతి చిన్న తరగతి కుటుంబాలు సుఖవంతమైన జీవితాలను గడుపుతూ వృద్ధులు పెన్షన్ల లబ్ధి పొందుతూ చివరి దశలో రేపెటికెట్ల అనే దిగులు లేకుండా ఆనందమైన జీవితాలను గడుపుతూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ఎమ్మెల్యే ప్రజల మధ్యనే ఉంటూ ఒక ఎమ్మెల్యేగా వారి అవసరాలు బాగోగులు చూస్తున్నటువంటి ఎమ్మెల్యేని ముచ్చటగా మూడోసారి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంబ కరుణాకర్, నీల బాలకృష్ణ, నాగారం ప్రశాంత్, దేవనపల్లి గణేష్, సింగిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, మంత్రాల సుమన్, గౌడెల్లి రాజేష్, చిగుళ్ళ గణేష్, చట్దీప్, అంబా భాయ్, అకుల నరసింహులు, నీల బిక్షపతి, కూతురు హరీష్, జిల్లా కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



యాద్రాద్రి భువనగిరి
వార్త

## ఇంటి నుంచే ఓటు వేసిన వృద్ధులు



**అడ్డగూడూరు ప్రభాతవార్త:**
ఓటు వేయలేని పరిస్థితిలో ఉండి పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, 80 ఏళ్ల పైబడిన వారు శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న 9 మంది ఇంటి వద్దనే ఓటు వేశారు. పోస్టల్ బ్యాలెట్‌తో కూడిన ఈవిఎంలను ఎన్నికల అధికారులు ఇంటి వద్దకే తీసుకెళ్లి, వారి ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అన్ని చర్యలు తీసుకున్నారు. దీంతో ఇప్పటివరకు 19 మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## కేసిఆర్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

### బీఆర్ఎస్‌లో చేరిన ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఋషిపాక గణేష్



**మోత్కూర్ ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను చూసి, కేసీఆర్ మాత్రమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని విశ్వసించి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరింగిందని ఎంఆర్పీఎస్ హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఋషిపాక గణేష్ మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ఎంఆర్పీఎస్ ఉద్యమంలో నాకు అండగా నిలిచిన ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగకి, శ్రేయోభిలాషులకు, ఎంఆర్పిఎస్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలేగా బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ళ దయాకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మర్రి అనిల్, బీఆర్ఎస్ పార్టీ ముషిపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు నేర్లకంటి మచ్చగిరి, సోలిపురం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**శాలిగౌరారం 24 ప్రభాతవార్త**
తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం మనిమద్దె గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు జీవనోపాధి కోసం హైదరాబాద్ పట్టణానికి వలస వెళ్లిన వారిలో కొత్తపేట, ఎల్‌బి.నగర్, నల్లకుంట, రామంతాపూర్, ఉప్పల్, కొండాపూర్‌లలో పలు కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారి నివాసాలకె వెళ్లి మందుల సామెల్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేడి ఎల్లయ్య, భూపతి శ్రీనివాస్‌గౌడ్, కత్తుల సాయికుమార్, బొడ్డుపల్లి జానీ, గొల్ల మహేష్, కత్తుల ఆంజనేయులు, దొంతూరి అనిల్, పలువురు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# వైభవంగా లక్ష తులసి పూజ



హుజూర్‌నగర్‌టౌన్ , ప్రభాతవార్త
కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శ్రీవేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో శుక్రవారం మహిళ రైతు భక్తులచే లక్ష తులసి అర్చన కార్య క్ర మం భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. పాతఃకాలంలో అమ్మ వారికి స్వామివారికి పంచామృతాలతో పంచసూక్తాలతో అభిషేకించి పట్టు వస్త్రాలతో, పూలమాలలతో అలంకరించారు. అలాగే మహా మండపంలోని భద్రపీఠంపై ఉభయదేవేరులైన రుక్మిణి,సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని మరియు సీతా లక్ష్మణ సమేత రామచంద్రస్వామిని,గోదాదేవిని అధిష్టింపజేసి లక్ష తులసి మాలలతో ప్రత్యేక పూజలు,అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామివార్లను మేళతాళాలతో పురవీధుల్లో ఊరేగింపు జరిపారు.నీరాజనం మంత్రపుష్పం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవా లయ ఈవో కొండారెడ్డి ఆధ్వర్యంలో 10 మంది రుత్విక్కులు,10 మంది అర్చకులు స్వామివారికి విష్ణుసహస్రనామాలు పఠిస్తూ తులసిని సమరి ్పంచారు. ఈ కార్య క్రమంలో కోటా సూర్యప్రకాశరావు, పొనుగుపాటి అశోక్,గుండా రమేష్, చిన్నం సురేష్,వశ్య పిచ్చమ్మ,వంకాయల పద్మ, వెన్నపద్మ, ఆండాలు,అనసూ యమ్మ,ముదుంబై శ్రీనివాసాచార్యులు, ఆలయ అర్చకులు నరగిరినాధుని నర్సింహాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## వైభవంగా పవిత్రోత్సవం



హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 24 ప్రభాతవార్త
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో శుక్రవారం సాయంత్రం పవిత్రోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి శ్రీవిష్ణుసహస్రనామ పారాయణం, విశ్వక్సే నారాధన, పుణ్యాహవచన ం, రక్షాబంధనం, దీక్షాస్వీకారం, మృత్సంగ్రహణం, అంకురారోపణ, వాస్తుపూజ, మంగళశాసనం, తీర్థప్రసాద గోష్ఠిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయఈవోఎంపి లక్ష్మణ రావు,చైర్మన్ గండు సైదులు, అర్చకులు ముదుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, స్థానాచార్యులు ముదుంబై శ్రీనివాసాచార్యులు, పవన్ కుమారాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, వినోద్‌కుమాచార్యులు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అకారణంగా విద్యార్థిని చితకబాదిన టీచర్

**పాఠశాలను ముట్టడించి దాడికి యత్నించిన పేరెంట్స్**
**తప్పును వెనకేసుకొచ్చిన హెచ్ఎం, యాజమాన్యం**
**చేతగానితనంతోనే రెండు సంవత్సరాలుగా దోపిడీ దౌర్జన్యాలు**
**చర్యకు పట్టు పట్టిన పేరెంట్స్**

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లోని నాలుగో తరగతి బాలికను ఓ టీచర్ కర్రతో ఆ కారణంగా విచక్షణారహితంగా కొట్టడంతో తీవ్ర గాయాలు కాగా పేరెంట్స్ పాఠశాలను ముట్టడించారు. శుక్రవారం విద్యార్థి తల్లిదండ్రులు తెలిసిన వివరాల ప్రకారం గురువారం రోజు బాలికను కర్రతో భుజంపై దండించడంతో భుజం ఉబ్బి తీవ్ర నొప్పి కావడంతో పేరెంట్స్ రెండు రోజులుగా పాఠశాలకు వెళ్లి పరిస్థితిపై ప్రశ్నించగా ప్రధానోపాధ్యాయురాలు చేసిన తప్పును సమర్థించుకొంటూ మరోసారి పేరెంట్స్ ను నిర్లక్ష్యంగా మాట్లాడడం యాజమాన్యం సమర్థించడం వల్ల మిగతా పేరెంట్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సదరు బాలిక తీవ్ర జ్వరంతో శుక్రవారం ఇంటి వద్దనే వైద్య చికిత్సలు చేసుకుంటుంది. రెండు సంవత్సరాలుగా దోపిడీ దౌర్జన్యాలు కొనసాగుతుండగా జిల్లా విద్యాధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో ఆగ్రహించి పేరెంట్స్ ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని, డీఈఓ తీరుపై అనుమానం ఉందని కావున కలెక్టర్, విద్యాశాఖ డైరెక్టర్ స్పందించాలని కోరారు.




## రాజాపేటలో రూ.3.20కోట్లపై సోషల్ ఆడిట్



రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల పరిధిలో సంవత్సరం పాటు ఉపాధి హామీ పథకం పనులపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ కార్యక్రమం జరిగింది. గత సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుండి ఈ సంవత్సరం మార్చి 31 వరకు జరిగిన పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించగా 3.2 కోట్ల నిధులు మంజూరు కాగా 3.7 కోట్ల కూలీలకు నిధులు పంపిణీ చేయగా రూ.13లక్షల విలువ గల మెటీరియల్ వెచ్చించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఏపీ డి.శ్యామల, ఏపీవో చండీరాణి, అసిస్టెంట్ మేనేజర్ ఆదిత్య వర్ధన్, ఎంపీడీఓ జ్ఞాన ప్రకాశరావు, ఎంపీఓ దినకర్, అంబులెన్స్ మెన్ వీరమల్లు, ఈసీ కరుణాకర్, మండల ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



తుంగతుర్తి, నవంబర్ 24 ప్రభాతవార్త:
మండలంలోని అన్నారం గ్రామంలో తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోగుల రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం 215 గడప గడపకు తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేస్తేనే అభివృద్ధి చెందుతుందని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ఓటు వేస్తే కరెంట్ కష్టాలు తప్పవని, అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్న, తెలంగాణ ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా కారు గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్టిపల్లి వెంకట్, రేగటి శ్రీనివాస్, కుంట మధు, జక్కుల నాగార్జున్, తరుణ్, లింగస్వామి, సన్ని, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓంనమః శివాయ ఏకానామ ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 24 ప్రభాతవార్త
స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు లింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగాకార్తీక ఏకాదశి సందర్భంగా 24గంటలపాటు నిరంతరంగా జరిగిన ఓం నమః శివాయ ఏకానామ ఉత్సవం అత ్యంత ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, రుద్రహోమములు, బిల్వఅర్చనలు, కార్తీకదీపారాధన, ఆకాశదీపోత్సవం, అన్నప్రసాదవితరణ, విశేష కార్తీకఅర్చనలు, అభిషేకములు, గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,సర్పంచ్ పందిళ్లపల్లి శంకర్‌రెడ్డి, చైర్మన్ వ్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి, సోమిరెడ్డి సైదిరెడ్డి,జనిగె వెంకటేశ్వర్లు,బోగాల కోటిరెడ్డి, వాంకుడోతు శంకర్,బీసం సైదులు,కోడె వెంకటేశ్వర్లు,సాముల కనకలక్ష్మి,కమతం రామతులశమ్మ,నరాలశెట్టి పుల్లేశ్వరమ్మతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చిలుక ద్వాదశి ప్రత్యేక పూజలు

త్రిపురారం,24నవంబర్,ప్రభాతవార్త:



పవిత్ర కార్తీక మాసాన్ని పురస్క రించుకుని మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం చిలుక ద్వాదశి పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి లోకేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు ఉసిరి, తులసి చెట్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజాది కార్యక్రమాల ఫలితాలను, ఫలాలను భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దేవీఉపాసకులు ఎల్లయ్య స్వామి, భక్తులు,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

తుంగతుర్తి, నవంబర్ 24 ప్రభాతవార్త:
తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు బండ మహేష్ , పోలేపాక మురళి, స్వామి, లక్ష్మయ్య, భిక్షం, కొండగడుపుల ముత్తయ్య, సోమయ్య, నాగయ్యలతో పాటు పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శుక్రవారం తుంగతుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే డా.గాదరి కిషోర్‌కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన వారిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన దొంగ అరెస్ట్... రిమాండ్

నేరేడుచర్లటౌన్ నవంబర్ 24 ప్రభాతవార్త
నేరేడుచర్ల పోలీసులు మూడు రోజుల్లోనే చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన దొంగను పట్టుకొని అరెస్ట్ చేశారు. ఈనెల 21న నేరేడుచర్ల పట్టణంలో రాత్రి 8గంటల సమయంలో వృద్ధురాలి మెడలో నుండి బంగారు గొలుసును లాక్కెళ్లిన పాలకవీడు మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన భూక్య రవి(30) శుక్రవారం ఉదయం పట్టుకొని అరెస్ట్ చేసి హుజూర్‌నగర్ కోర్టుకు రిమాండ్ చేసినట్లు నేరేడుచర్ల ఎస్ఐ పరమేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం నేరేడుచర్ల పట్టణంలోని జనగబాయి వీధిలో నివసిస్తున్న రాయి సైదమ్మ తన ఇంటిముందు నిలబడి ఉండగా 2 తులాల బంగారపు పుస్తెలతాడు, 2 తులాలనల్లపూసల గొలుసు గుంజుకొని పారిపోయాడు. నేరస్తుడు తాను దొంగతనం చేసిన సొత్తును నేరేడుచర్లలో అమ్మేందుకు అనుమానాస్పదంగా తిరుగుతుండగా పట్టుకొని విచారణ చేయగా దొంగతనం విషయం వెల్లడైందన్నారు.

నిందితుని నుండి దొంగిలించిన వస్తువులతోపాటు దొంగతనానికి ఉపయోగించిన టిఎస్ 29జె9815 నెంబర్‌గల స్ప్లెండర్ ప్లస్ మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

ధర్మపురి,ప్రభాతవార్త :



ప్రత్యేక రాష్ట్రం మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రం బారాసా ప్రభుత్వంలో అప్పుల పాలైందని,రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండల కేంద్రంతో పాటు బుగ్గారం మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ధర్మపురి లోని ఎస్సీకాలనీలో గడప గడపకు ప్రచారం నిర్వహించగా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్, చందయ్యపెల్లి, వెల్గొండ,సిరికొండ, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ బారాసా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అసలైన లబ్దిదారులకు అందడం లేదని అవి పూర్తిగా పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక చదువుతున్న యువకులు,దిక్కుతోచని స్థితిలో ఉన్నారని,వారికి నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంత వరకు అందించలేదని విమర్శించారు. వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి నాణ్యత లోపంతో అది కూలిపోయే స్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక 6 గ్యారంటీ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమం చేకూరుతుందని హామీ ఇచ్చారు. తాను ఇప్పటివరకు 3 సార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయానని, ప్రజలందరూ ఒక్కసారి ఆశీర్వదించి తనకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్తీకమాసం క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలో వివిధ ఆలయాల్లో క్షీరాబ్ది ద్వాదశి వేడుకలు ఏకాదశి వేడుకలు ఏకాదశి తర్వాత వచ్చే కార్తీక శుద్ధ ద్వాదశిని క్షీరాబ్ది (చిలుక) ద్వాదశి అని అంటారు. ఏకాదశి నాడు విష్ణుమూర్తి క్షీర సాగరం నుంచి బయలుదేరి వచ్చి తనకెంతో ప్రియురాలైన తులసి ఉండే బృందావనంలో ద్వాదశి నాడు ప్రవేశిస్తాడు. ఆ కారణం చేతనే శుక్రవారం తులసి దగ్గర విశేష పూజలు జరుపుతుండటం ఆచారంగా వస్తోంది. ఈ ద్వాదశినే క్షీరాబ్ది ద్వాదశి 'మధన ద్వాదశి,చిలుక ద్వాదశి' అని కూడా అంటారు. దేవ దానవులు సముద్రాన్ని మధించింది. కార్తీక శుద్ధ ద్వాదశి నాడని,దానికి గుర్తుగానే ఈ ద్వాదశిని జరుపుకోవడం ఆచారమైందని పెద్దలంటారు. ఈ రోజున కడలిలో శయనించిన విష్ణువు కార్తీక శుద్ధ ద్వాదశినాడు,లక్ష్మి,బ్రహ్మలాంటి దేవత లందరితో కలిసి తులసి దగ్గరకు వస్తాడు. ఆ రోజున సూర్యాస్తమం తర్వాత తులసిని,విష్ణువును పూజించిన దానాది కార్యక్రమాలు చేసే వారికి కేశవుని అనుగ్రహం లభిస్తుందని విశ్వాసం,ఇంకా దీపదానం చేసే వారికి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని పండితులు అంటు న్నారు. ఇంకా కార్తీక ద్వాదశి రోజున తులసిని పూజించడం ద్వారా ఎన్నో రకాల వ్యాధుల నుండి దూరం కావచ్చు. ఈ రోజున కొన్ని తులసి దళాలను నములుతూ ఉంటే రోగ నిరోధర శక్తి పెరుగుతుంది. అందుచేత కార్తీక శుద్ధ ఏకాదశి,ద్వాదశి రోజుల్లో శివ,విష్ణువులతో పాటు తులసి కోటను కూడా పూజించేవారికి ఈతి బాధలు,తొలగి,సకల సంతోషాలు చేకూరుతాయని విశ్వాసం,ఇంకా ఈ రోజుల్లో శైవ,వైష్ణవ, క్షేత్రాలను దర్శించుకునే వారికి అనుకున్న కార్యాలు సిద్ధిస్తాయని చెబుతున్నారు.

# శ్రీచైతన్యలో కొనసాగుతున్న ఫార్మాసీ ఉత్సవాలు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:




మండలంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న 62 వ జాతీయఫార్మాసీ ఉత్సవాల్లో భాగాంగ జరుగుతున్న అవగాహన సదస్సును అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ డ్రగ్స్ లైసెన్స్ ఆథార్టీ,డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ వరంగల్ జోన్ డా.జి.రాజ్యాలక్ష్మి, కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి గార్లు సంయుక్తంగాజ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా రాజ్యలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రతి మండల షాపునందు తప్పనిసరిగా ఫార్మాసిస్టు ఉండాలని,రోగులకు సరియైన సూచనలు ఇవ్వాలని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు,కళాశాల చైర్మన్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి సదస్సులను తమ ఎదుగుదలకు ఉపయోగించుకొవాలని,తద్వారా సమాజానికి సేవలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల డైరెక్టర్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఔష వినియోగం,వాటి దుష్ప్రవాలపై అవగాహన కలిగి ఉండాలని,అనవసరమైన ఔషధ వాడాకాన్ని నియంత్రించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామనర్సింహరెడ్డి,అప్పారావు,రవిందర్ రెడ్డి,రాంప్రసాద్, చంద్రమౌళి, ధనుంజయ్ అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గంలో అభివృద్ధిని చూసి ఓటేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని కౌసర్ మజీద్,జామ్ జామ్ మజీద్,నూర్ మజీద్‌ల వద్ద ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను,బిఆర్ఎస్‌పార్టీ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రజలను కోరిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు క్యాదాసు నవీన్,ముస్కు నారాయణరెడ్డి,బొడ్ల జగదీష్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన పోరండ్ల యువకులు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన 20 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అనంతరం పోరండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దుంపల కరుణాకర్‌రెడ్డి ఎన్నికల ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే రవి,యూత్ అధ్యక్షులు తోట మహేష్,బాలు,అశోక్,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# హోమ్ ఓటింగ్‌పై కలెక్టర్‌కు సీనియర్ సిటిజన్స్ కృతజ్ఞతలు



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలో వయోవృద్ధులకు,దివ్యాంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించినందుకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషను కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్‌ను కలిసి సీనియర్ సిటిజన్స్‌కు నవంబర్ 30 పోలింగ్ రోజున ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హోమ్ ఓటింగ్‌పై వయోవృద్ధులకు అవగాహన కల్పించి ధరఖాస్తులు చేయించిన సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్‌కుమార్ వారి సంఘ ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు. సీనియర్ సిటిజన్స్‌కు నేరుగా వెళ్లి ఓటు వేసేందుకు ఎన్నికల అధికారులకు సూచిస్తామన్నారు. పోలింగ్ రోజున ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని వయోవృద్ధులందరు ఓటింగ్‌లో పాల్గొనేందుకు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షుడు యండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.అశోక్‌రావు,సయ్యద్ యూసుఫ్,వి.ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేత

**-బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మోహన్ గెలుపు కోసం మహిళల ప్రచారం**
**-బీజేపీ రాష్ట్ర నాయకురాలు గాజుల స్వప్న**

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ బీజేపీ అభ్యర్థి ఆరెపల్లి మెహన్‌ను ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో బీజేపీ పథకాలను ఇంటింటా తిరుగుతూ బీజేపీ రాష్ట్ర నాయకురాలు గాజుల స్వప్న శుక్రవారం ఇస్తృతంగా ప్రచారం చేశారు. మానకొండూర్ కేంద్రంలో బీజేపీ నాయకులు, మహిళలు ఇంటింటా ప్రచారం చేపట్టి కేంద్ర ప్రభుత్వం పథకానలు ప్రజలకు అవగాహన కల్పించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఏటా నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు సుమలత, తిమ్మాపూర్ అధ్యక్షురాలు వరలక్ష్మి, విజయలక్ష్మి, సుమలత, కవితచ తిరుపతి, శ్రీనివాస్, కొండ్ర సురేష్, ప్రదీప్‌యాదవ్ మహిళలు పాల్గొన్నారు.



# ముఖ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

**-రానున్న రోజులే అతికీలకం**

**-పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్**

**మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త**

రానున్న ఐదు, ఆరు రోజులు ముఖ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని మహ ముత్తారం పిఏసిఎస్ ఛైర్మన్ సోమ శాంతకుమార్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయం అతిదగ్గరలో ఉందని రానున్న రోజులు తమకు అత్యంత కీలకమని, కావున ప్రతి ఒక్క కార్యకరతన అప్రమత్తంగా ఉండి, ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించుకునేందుకు అందరూ కృషి చేయాలని సోమ శాంతకుమార్ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్, ఉపసర్పంచ్ దయ్యాల మీనా-బాపు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వేముల



బాలకృష్ణ, యూత్ అధ్యక్షుడు బూతం మధూకర్, పిఏసిఎస్ డైరెక్టర్ కంపే రాజయ్య, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు పేరాల జగపతిరావు, సీనీయర్ నాయకులు బొంపల్లి వెంగళరావు, వార్డు సభ్యుడు గద్రెపల్లి శ్రీనివాస్, గ్రామ కో-ఆప్షన్ సభ్యుడు పేరాల త్రీలోచన్ రావు, కంపే మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ పెండ్యాల సత్యనారాయణ, పెండ్యాల నర్సయ్య, పెండ్యాల బాలకృష్ణ, తెల్ల నారాయణ, పురుషోత్తం రాజయ్య, కట్ల కిష్టయ్య, చిర్ర సారయ్య, కొర్రల్ల మల్లయ్య, కడిగిన దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**-కొయ్యూర్‌లో పోలీసుల ప్లాగ్ మార్చ్**

**మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూర్ కూడలీలో కాటారన సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో కొయ్యూర్ పోలీసులు ప్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది, అసౌకర్యం కలగకుండా పోలీసులు 24గంటలు ఎన్నికల విధుల్లో సిద్ధంగా ఉన్నారని సిఐ రంజిత్‌రావు తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడడం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మహాముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి, కొయ్యూర్ ఎస్ఐ కుమారస్వామి, బిఎస్ఎఫ్ జవాన్‌లు పాల్గొన్నారు.



## గీతా కార్మికునికి తీవ్ర గాయాలు



**మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త**

మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన మార్క రాజలింగు ఉదయం తాటిచెట్టు ఎక్కడానికి ఇంటీ సమీపంలో ఉన్న తాటిచెట్టును ఎక్కగా ప్రమాదవశాత్తు మోకుజారీ పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు గమనించి చికిత్స నిమత్తం అసుపత్రికి తరలించారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## మూడు రోజులు సీసీఐ పత్తి కొనుగోళ్లు బంద్

**చిట్యాల, నవంబర్ 24, ప్రభాతవార్త**

చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో గల ఆంజనేయ ఆగ్రో మిల్లు వద్ద కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) పత్తి కొనుగోళ్లు మూడు రోజుల పాటు బంద్ చేస్తున్నట్లు సీసీఐ అధికారి కులకర్ణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి కనక శేఖర్ శుక్రవారం తెలిపారు. శనివారం వర్ష సూచన ఉండడం వలన, ఆదివారం సెలవు, సోమవారం కార్తీక పౌర్ణమి సెలవులు ఉండడం వలన మూడు రోజులు సీసీఐ పత్తి కొనుగోళ్లను బంద్ చేయడం జరుగుతుందని, తిరిగి మంగళవారం కొనుగోళ్లు ఉంటాయని వారు తెలిపారు.

## సొంతగూటికీ చేరిన మేకల చంద్రయ్య, రాజు

**-కాంగ్రెస్ పార్టీలో చేరికల పర్వం**



**మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన మేకల చంద్రయ్య, మేకల రాజు రాష్ట్ర ఎలక్షన్ క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ ఇనుకొండ వెంకట్‌రెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు పార్టీలో చేరిన మేకల చంద్రయ్య, రాజులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**-మహాముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి**



**-పెగడపల్లిలో పోలీసుల ప్లాగ్‌మార్చ్**

**మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త**

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైన సరే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మహాముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. శుక్రవారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో ఎస్ఐ సుధాకర్ దాసరి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ జవానులతో కలిసి ప్లాగ్‌మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పుట్ట మధుకు హమాలీ సంఘం మద్దతు

**మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ముక్తేశ్వర హమాలీ సంఘ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ అభ్యర్థి పుట్ట మధుకు పూర్తి మద్ధతు తెలుపుతూ శుక్రవారం సంఘంలోని 50మంది సభ్యులు బిఆర్ఎస్ కండువాలు కప్పుకున్నారు. పుట్ట మధు గెలుపు కోసం తనవంతు సహకారం అందిస్తామని, బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సంఘం అధ్యక్షులు ఆషాఢపు సతీష్ అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనీయర్ నాయకుడు కోట రవి గౌడ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్, కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మల్కా రాజేశ్వర రావు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవరనేని రాజేశ్వర రావు, మాజీ సర్పంచ్ బూడిద మల్లేష్, బీసీ మండల నాయకుడు గుమ్మడి రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా ప్రధానకార్యదర్శిగా ఏనుగు నాగరాణి

**మల్హర్‌రావు, నవంబర్ 24, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా వల్లెంకుంట ఎంపీటీసీ ఏనుగు నాగరాణీని నియమిస్తూ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకపు ఉత్తర్వులను జారీ చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా నాగ ొరాణి మాట్లాడుతూ..తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ కొండ రాజమ్మ, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతకానిపల్లిలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

**మహాముత్తారం, నవంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని పోలంపల్లి నేతకానీ పల్లిలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా బొట్టు అప్పజెప్పుతూ శ్రీధర్‌బాబుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాంనేని వెంకట్రాజం, ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ ఎంపిపి కిషన్ నాయక్, తాటి లచ్చయ్య, జంగా లచ్చయ్య, గుంపుల రామయ్య, ఇంతియాజ్ బేగ్, కొండగోర్ల బాపు, తాటి పోచయ్య, రజాకర్, వార్డు సభ్యురాలు రాంనేని సత్యమ్మ-మల్లయ్య, రాంనేని కృష్ణంరాజ్, పోలం సదానందం, ఎండి బాపుజానీ, పాడి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.






# బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గెలుపుకై ప్రచారం

నాంపల్లి,24నవంబర్,ప్రభాతవార్త:

మునుగోడు బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బిజెవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్ గౌడ్ కోరారు. నాంపల్లి మండల కేంద్రంలో బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మునుగోడు నియోజకవర్గం తాగు,సాగునీరు. ఉద్యోగ, విద్య, వైద్యం, ఉపాధి వంటి అంశాలకు నోచుకోలేదని, బిజెపి,కాంగ్రెస్ పార్టీలు మును గోడుకు చేసిందేమి లేదని , కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోడి ప్రభుత్వం ఏవిదంగా అభివృద్ధి చెందుతుందో ,అదేవిదంగా మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా రాష్ట్రంలో ఒక్క బిసినికూడా ఇప్పటివరకు



ముఖ్యమంత్రిని చేయలేదని,రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పాలని, బిసిని ముఖ్యమంత్రిని చేస్తానన్న బిజెపికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కర్నాటి సాంభశివ, కామిశెట్టి శ్రీనివాస్, నాంపల్లి శివ, తారక్, కాశయ్య, మధు, బాస్కర్,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నీరుగార్చిన బిఆర్ఎస్

...టిపిజెఏసి

దేవరకొండ,24నవంబర్,ప్రభాతవార్త:

బూటకపు మాటలతో గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విధ్వంసానికి గురిచేసిందని టిపిజెఏసి కన్వీనర్ దర్శనం నరసింహ అన్నారు. శుక్రవారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గత 10సంవత్సరాల పాలనలో తెలంగాణను అప్పుల తెలంగాణగా చేశారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గాలికి వదిలేసి ప్రాజెక్టుల పేరుతో ఆస్తులు సంపాదించారని అన్నారు. ధరణి పేరుతో పేద రైతులకు అన్యా యం చేశారని, గత ఎన్నికల్లో ఇచ్చిన ఉద్యోగ కల్పన తదితర హామిలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని మండిపడ్డారు.



తన గారడీ మాటలతో ప్రజలను మోసగించారని అన్నారు. తిరిగి ఓట్లకోసం అమలు కాని హామిలను ఇస్తూ ప్రజల ముందుకు వస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. డాక్టర్లు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, కర్షక ప్రజా సంఘాలతో గత 5 సంవత్సరాల క్రితం ఏర్పడిందే తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటిఅని అన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కెసిఆర్ కుటుంబ పాలనపై ఎలాంటి చర్యలు తీసుకోని బిజెపిని ఓడించాలని అన్నారు. ఈ సమావేశంలో టిపి జెఏసి ఉమ్మడి జిల్లా కమిటి నెంబర్ దాడి భాస్కర్‌రెడ్డి,న్యాయవాది మాతంగి సురేష్ కుమార్,జీవన్ ,తదిరులు పాల్గొన్నారు .

## కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలి

.... పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ,24నవంబర్,ప్రభాతవార్త:

కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలను జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి , జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం దేవర కొండలో ఏఐటియుసి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్క రించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ పోరాడి సాధించుకున్న చట్టాలను నీరు గారుస్తున్నారని ఆరోపించారు. కనీస వేతన చట్టాలు అమలు చేయకుండా శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని,కార్మికులను పర్మినంట్ చేస్తామని చెప్పిన హామీని అమలు చేయలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడి 10 సంవత్సరాలు అవుతున్నా కాంట్రాక్టు వ్యవస్థ కొనసాగుతుందన్నారు. కార్మిక వ్యతిరేక



విధానాలను అవలంభిస్తున్న బిజెపి ,బిఆర్ఎస్ పార్టీలను ఓడించి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటి యుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట్రాములు, మండల కార్యదర్శి ఆలమోని మల్లయ్య, జిల్లా కమిఇ సభ్యులు నీలా వెంకటయ్య శ్రీను, జాకీర్, కమలాకర్, అంజి , సాయిలు, వెంకటనారాయణ, శరత్ , పాల్గొన్నారు.

## గోవుకు ఘన విజయం అందిద్దాం

...యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్

చండూరు,24నవంబర్,ప్రభాతవార్త:



సకల దేవతా స్వరూపమైన గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఏకైక డిమాండ్‌తో ఎన్నికల సమరంలోకి దిగుతున్న గోమాతకు అండగా నిలుద్దాం, గోవుకు ఘనవిజయాన్ని అందిద్దామని మునుగోడు నియోజకవర్గ యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్ అన్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా చండూరుకు వచ్చిన ఆయన గోమాతను పూజించాలని,గోవులకు అండగా ఉండాలన్నారు. రోడ్డురోలర్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. సీరియల్ నెంబర్10పై ఓటు వేయాలని కోరారు.

## సల్లా లచ్చిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బుసిరెడ్డి

పెద్దవూర, నవంబర్ 24 ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, చలకుర్తి గ్రామస్తులు సల్లా అంజిరెడ్డి తండ్రి ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సల్లా లచ్చిరెడ్డి దశదిన కార్యక్రమానికి బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం లచ్చిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండలం వైస్ ఎంపిపి యడవెల్లి దిలీప్‌రెడ్డి, గేమ్యానాయక్ తండా సర్పంచ్ నరేష్‌నాయక్, ముస్లిం మైనార్టీల సంఘం తిరుమలగిరి మండలాధ్యక్షుడు నయీమ్‌పాష, నితీన్, అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## విజిఎల్ ఫంక్షన్ హాల్ ప్రారంభించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

చండూరు,24నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని కోటయ్యగూడెం గ్రామంలో మునుగోడు నియోజకవర్గం గౌడ సంఘం నాయకులు వడ్డేపల్లి గోపాల్‌గౌడ్‌కు సంబం దించిన ఫంక్షన్ హాల్‌ను శుక్రవారం బిసి సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ప్రారంభించారు.కార్యక్రమంలో బోయపల్లి హను మంతు ,వడ్డేపల్లి యాదయ్య, వడ్డేపల్లి వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

## గౌడన్నలకు ఇచ్చిన మాట తప్పిన కెసిఆర్: అంతటి హరిప్రసాద్‌గౌడ్

మర్రిగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమంలో విశేష కృషి చేసిన గౌడన్నలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన మాటను తప్పి వారి మనోభావాలను దెబ్బతీశారని మును గోడు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన అంతటి హరిప్రసాద్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మును గోడు నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న గౌడన్నల ఓటర్లను మరిచారని, ఇటీవల బిసి బంధు పథకంలో గౌడ కులస్తులను చేర్చకపోవడం కెసిఆర్ నియంతృత్వానికి నిదర్శనమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కెసిఆర్‌కు గౌడ కులస్తులు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారన్నారు. గౌడన్నల సంక్షేమాన్ని విస్మరించిన బిఆర్ఎస్, కెసిఆర్‌ను గద్దెదించాలన్నారు. రైతన్నలకు లక్ష రూపాయల రుణమాఫీ, టిఎస్‌పిఎస్‌సి పరీక్షా పత్రాల లీకేజి, నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన అధికార ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు తగిన బుద్ధి చెపా ్ఫలన్నారు. ఏది ఏమైనా కెసిఆర్ నిరంకుశ పాలనను పూర్తిగా తెలంగాణ ప్రజలు వ్యతిరేకిస్తున్నారని స్పష్టం చేశారు.

## బిజెపి అభ్యర్థి చలమల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

మర్రిగూడ, నవంబర్ 24 ప్రభాతవార్త

మునుగోడు బిజెపి అభ్యర్థి చలమల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం మండల కేంద్రమైన మర్రిగూడలో బిజెపి నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు బిజెపి చేసిన కృషిని వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు, నాయకులు తమ స్వప్రయోజనాల కోసమే ఎన్నికల సమయంలో తెలంగాణ వాదాన్ని వినిపిస్తున్నారని, ఎన్నికలవగానే తమ వ్యక్తిగత ప్రయోజనాలు, లాభాల కోసం పాకులాడుతారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఆశీర ్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, రాజేందర్‌నాయక్, పరశురాం, గ్యార యాదగిరి, గ్యార రామలింగం, వెంకటేష్, బోయపల్లి శ్రీరాములు, కోడిచెర్ల జంగయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ హనుమంతు



భువనగిరి ప్రభాతవార్త: పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వెన్నెల కాలేజీలో ప్రిసైడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీనితో మాస్టర్ ట్రైనర్స్ ద్వారా రెండు విడతల శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు చేయవలసిన విధులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ నిర్వహణపై సరైన అవగాహన ఉండాలని, పోలింగ్ నిర్వహణ ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ ఆఫీసర్లదని, నిబంధనల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ విధులు నిర్వహణ ప్రధాన బాధ్యత ప్రిసైడింగ్ ఆఫీసర్లదని, నిబంధనల మేరకు ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ విధులు నిర్వహించాలని అన్నారు. పోలింగ్ ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో చెక్ లిస్ట్ ప్రకారం కవర్స్, ఫామ్స్, మెటీరియల్, ఈవిఎం యంత్రాల సీల్ ట్యాగ్స్, వివిప్యాట్లో పేపర్ లోడ్, అడ్రస్ ట్యాగ్స్ మొదలైనవి సరిచూసుకోవాలని, పోలింగ్ టీముతో కలిసి సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకున్న తరువాత పరిసరాల పట్ల అవగాహన పరచుకోవాలని తెలిపారు. ఏజెంట్లకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పోలింగ్ నిబంధనలను తెలియపరచాలని, ఉదయం పోలింగుకు 90 నిమిషాల ముందు మాక్ పోలింగుకు హాజరయ్యేలా పోలింగ్ ఏజెంట్లకు తెలియపరచాలని తెలిపారు. పోలింగ్ అధికారులకు విధులు అలాట్ చేయాలని, మెటీరియల్ను పోలింగ్ కేంద్రంలో సిద్ధపరుచుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించిన అనంతరం క్లియర్ చేసి ఈవిఎం యంత్రాలకు సీల్ వేసి పోలింగుకు సిద్ధం కావాలని, పోలింగ్ అధికారుల సమన్వయ భాగస్వామ్యంతో ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఒక అభ్యర్థికి ఒక ఏజెంటును మాత్రమే అనుమతించాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ననుసరించి పోలింగ్ కేంద్రంలో వంద మీటర్ల లోపు ఎలాంటి ప్రచారాలు, ప్రచార సామాగ్రి వినియోగించకుండా చూసు కోవాలని, సంబంధిత ఫారాలు పూర్తి చేయాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీలో పోలింగ్ సరళిని నమోదు చేయాలని, ప్రతి రేండు గంటలకోసారి పోలింగ్ శాతాన్ని సెక్టార్ ఆఫీసర్లకు తెలియచేయాలని, ఓటింగ్ పూర్తి అయిన తరువాత ఏజెంట్ల సమక్షంలో సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల మెటీరియల్ను రిసెప్షన్ సెంటర్లో తిరిగి చెక్ లిస్ట్ ప్రకారం అప్పగించాలని తెలిపారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి నవంబర్ 24 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడు మ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్కుమార్, మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈవిఎం,వివిప్యాట్లను పరిశీలన
### కలెక్టర్ ఆర్వి కర్ణన్



చందూరు,24నవంబర్,ప్రభాతవార్త : ఈ నెల 30న సాధారణ ఎన్నికల పోలింగ్ జరుగనున్న సందర్భంగా ఈవిఎం వివిప్యాట్ల కమిషనింగ్ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ,ఎన్నికల అధికారి ఆర్వి కర్ణన్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఈవిఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులు ఏర్పాటు ,సిసి కెమరాల ఎదుట పక్కాగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.స్ట్రాంగ్ రూం నిర్వహణ తదితర అంశాల గురించి రిటర్నింగ్ అధికారి ఆర్.దామోదర్రావును అడిగి తెలుసుకున్నారు. ఈవిఎంలలో సింబల్ లోడింగ్లలో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి : అడిషనల్ కలెక్టర్




హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 24: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం హాలియాలోని నిర్మల హైస్కూల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గ స్వీప్ ఓటర్ల అవగాహన సదస్సు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటును వినియోగించుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమానికి సుమారు 500 మంది మహిళలు హాజరయ్యారు. అనంతరం నిర్మల హైస్కూల్ నుంచి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటును వినియోగించుకోవాలని ప్రధాన సెంటర్లో ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, డీఆర్డీఏ పీడీ కాలాందిని, హాలియా, సాగర్ మున్సిపాలిటీ కమిషనర్ కందిమళ్ల వీరారెడ్డి, ప్రభాకర్రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీవోలు, హాలియా మున్సిపాల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, వసంతకుమార్, మున్సిపాల్ సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎమ లు, ఆశా వర్కర్లు, ఎస్హెచ్జీ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నల్గొండ జిల్లా స్థాయి సమావేశం కమిటీ ఛైర్మన్, జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అధ్యక్షతన శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జి.యం.కోటేశ్వరరావు,కమిటీ సభ్యులు డీపీఆర్ఓ, పి.శ్రీనివాస్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కమిటీ పనితీరుపై కూలంకషంగా చర్చించడం జరిగినది. ఇప్పటివరకు ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన దరఖాస్తులు, వాటిని పరిశీలించిన విధానం,జారీ చేసిన అనుమతులు,పెయిడ్ న్యూస్ పరిశీలన తదితర అంశాలను చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు ఎంసిఎంసి కమిటీ క్రమం తప్పకుండా ప్రతి రోజు పెయిడ్ న్యూస్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ఎన్నికల ప్రచార ప్రకటనలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అభ్యంతరకర వీడియోలు, సందేశాలు తదితర వాటిపై చర్చించి తగు చర్యల నిమిత్తం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి దిశానిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారం కోసం వచ్చే దరఖాస్తులకు సంబంధించి వాటిలోని అంశాలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి అభ్యంతరం లేని వాటికే అనుమతులు మంజూరు చేయాలన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎన్నికలతో ముడిపడిన అంశాలను అనునిత్యం నిర్విరామంగా నిశిత పరిశీలన జరపాలని, అవసరమైన వాటిని తగిన రీతిలో రికార్డు చేయాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి: వెంకట్రావు



నూతనకల్, నవంబర్ 24, ప్రభాతవార్త: ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసినటువంటి పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు తప్పక కల్పించాలని ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకట్రావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలలో నీటి సౌకర్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను తప్పకుండా కల్పించాలని తెలిపారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీటీ శ్రీధర్నాయక్, ఎన్నికల అదికారులు గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ ముఖ్యమైనవి: ఎస్పీ



సూర్యాపేటక్రైం, నవంబర్ 24, ప్రభాతవార్త : ఎన్నికల విధుల పర్యవేక్షణలో భాగంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఫ్లయింగ్ స్క్వా టీమ్స్, స్టాటికల్ సర్వే లైన్స్ టీమ్స్ సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీ రాహుల్హెగ్డే సూచన లు చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీమ్స్ విధులు చాలా ముఖ్యమైనవని, శాంతి భద్రతల సిబ్బందితో సమన్వయంతో పని చేస్తూ అక్రమ రవాణాను నిరోధించడంలో ప్రలోభాలు నివారణలో ప్రధానంగా పని చేస్తున్నారు అని తెలిపారు. ఎన్నికల సమయం సమీపిస్తున్నందున సిబ్బంది చాలా సమర్ధవంతంగా పనిచేయాలని తెలిపారు. ఎన్నికల ముందు రోజు నుండి ప్రజల నుండి ఫిర్యాదులు పెరుగుతాయని, ఫోన్ కాల్స్ ద్వారా, సోషల్ మీడియా ద్వారా చాలా సమాచారం అందే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఫిర్యాదు, సమాచారాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమయాన్ని వృధా చేయకుండా వేగంగా పని చేయాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్ నందు అన్ని నియోజకవర్గాల పరిధిలో పని చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, స్టాటికల్ సర్వే లైన్స్ టీమ్స్ సిబ్బందికి పోలీస్ నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.